

# మనం





## కృష్ణా - గుంటూరు

ఎన్టీఆర్, పల్నాడు, బాపట్ల

మంగళవారం । 21 । ఏప్రిల్ । 2026 పేజీలు: 15


# అదరహో..

## కొండపల్లి బొమ్మల పండగ



- విజయవంతంగా ముగిసిన మూడు రోజుల ఉత్సవాలు
- కొండపల్లి బొమ్మకు, కొండపల్లి కళాకారులకు కొత్త ఉత్తేజం
- చివరి రోజు కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్న పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్

15

# కొండపల్లి బొమ్మలకు విశ్వవ్యాప్త గుర్తింపు తెస్తాం





పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గే

మూడు రోజుల పాటు కనువిందు చేసిన 'కొండపల్లి బొమ్మల పండుగ-2026' ముగింపు వేడుకల్లో పాల్గొన్న మంత్రి దుర్గేష్

కొండపల్లిని అంతర్జాతీయ స్థాయి 'ఎక్స్పీరియన్స్ సెంటర్'గా తీర్చిదిద్దుతామని ప్రకటన

ప్రతి ఏటా ఏప్రిల్ 18 నుండి 20 వరకు అధికారికంగా ఉత్సవాల నిర్వహిస్తామని వెల్లడి

కొండపల్లి సమీప పర్యాటక ప్రాంతాలు కలిపి పర్యాటక సర్క్యూట్ ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం.

వారసత్వ కళాసృష్టి 'కొండపల్లి బొమ్మ'.. భావితరాలకు ఈ కళను అందిస్తాం: మంత్రి దుర్గేష్

2

# వేసవి తీవ్రత దృష్ట్యా

## చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి

జిల్లా కలెక్టర్ సి.యం.సాయి కాంత్ వర్మ.

5



# అప్రమత్తతే అగ్ని ప్రమాదాల నివారణకు కీలకం

ఘనంగా ముగిసిన అగ్నిమాపక వారోత్సవాలు.
అవగాహనతోనే అగ్ని ప్రమాదాల నివారణ - ప్రజల సహకారం కీలకం
అగ్నిమాపక శాఖ అడిషనల్ డైరెక్టర్ జి. శ్రీనివాసరావు (నార్త్)

12



# కొండపల్లి బొమ్మలకు విశ్వవ్యాప్త గుర్తింపు తెస్తాం

**పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ మూడు రోజుల పాటు కనువిందు చేసిన 'కొండపల్లి బొమ్మల పండుగ-2026' ముగింపు వేడుకల్లో పాల్గొన్న మంత్రి దుర్గేష్**

**కొండపల్లిని అంతర్జాతీయ స్థాయి 'ఎక్స్పీరియన్స్ సెంటర్'గా తీర్చిదిద్దుతామని ప్రకటన**

**ప్రతి ఏటా ఏప్రిల్ 18 నుండి 20 వరకు అధికారికంగా ఉత్సవాల నిర్వహిస్తామని వెల్లడి**

**కొండపల్లి సమీప పర్యాటక ప్రాంతాలు కలిపి పర్యాటక సర్క్యూట్ ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం.**

**వారసత్వ కళాసృష్టి 'కొండపల్లి బొమ్మ'.. భావితరాలకు ఈ కళను అందిస్తాం: మంత్రి దుర్గేష్**

**సహజత్వానికి నిలువుటద్దం కొండపల్లి బొమ్మలు.. ముగింపు వేడుకల్లో మంత్రి కందుల దుర్గేష్ ప్రశంసలు**

**కొండపల్లి వేదికగా సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు.. కేక్ కట్ చేసిన మంత్రి దుర్గేష్**

**గడిచిన ఐదేళ్లలో పర్యాటక రంగం కుదేలైంది.. కూటమి ప్రభుత్వంలో పూర్వవైభవం: మంత్రి కందుల దుర్గేష్**

**ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాదు చొరవ అభినందనీయం.. వైభవంగా కొండపల్లి ఫెస్టివల్**

**ఏపీ బ్రాండ్గా కొండపల్లి బొమ్మ.. పర్యాటక సర్క్యూట్గా అభివృద్ధి చేస్తామన్న మంత్రి దుర్గేష్**



కొండపల్లి,విజయవాడ ,ఏప్రిల్ 20,(మనం బ్యూరో): తెలుగు సంస్కృతికి నిలువుటద్దం, శతాబ్దాల చరిత్ర గల కొండపల్లి బొమ్మల కళను విశ్వవ్యాప్తం చేస్తామని ఆంధ్రప్రదేశ్ పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ప్రకటించారు. ఎన్టీఆర్ జిల్లా కొండపల్లిలో ఏప్రిల్ 18 నుండి 20 వరకు మూడు రోజుల పాటు అత్యంత వైభవంగా జరిగిన 'కొండపల్లి బొమ్మల పండుగ-2026' ముగింపు వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

### కళాకారుల సృజనాత్మకత సాటిలేనిది: మంత్రి దుర్గేష్

ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ, ప్రపంచ వారసత్వ దినోత్సవం (ఏప్రిల్ 18) సందర్భంగా ప్రారంభమైన ఈ వేడుకలు విజయవంతం కావడం సంతోషకరమన్నారు. 'ప్రకృతి సిద్ధమైన రంగులు, అద్భుతమైన సృజనాత్మకతతో తయారయ్యే కొండపల్లి బొమ్మలు మన రాష్ట్రానికి ఒక బ్రాండ్ అంబాసిడర్ వంటివి. గడిచిన ఐదేళ్లలో కళలు, కళాకారులు నిర్లక్ష్యానికి గురయ్యారు. కానీ కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల సారథ్యంలో పర్యాటక రంగానికి, కళలకు పూర్వవైభవం తెస్తున్నాం,' అని పేర్కొన్నారు. అమరావతి ఆవకాయ ఫెస్టివల్, విజయవాడ ఉత్సవ్, విశాఖ, అనకాపల్లి ఉత్సవ్, గండికోట ఉత్సవ్ తదితర ఉత్సవాలతో ఏడాదంతా పర్యాటక శోభ ఉండేలా పర్యాటక ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు.

### భవిష్యత్ ప్రణాళికలు – ఎక్స్పీరియన్స్ సెంటర్ గా కొండపల్లి

ప్రతి ఏటా ఏప్రిల్ 18 నుండి 20 వరకు కొండపల్లి బొమ్మల పండుగను పర్యాటక శాఖ ఆధ్వర్యంలో అధికారికంగా నిర్వహిస్తామని వెల్లడించారు. కొండపల్లి సమీపంలోని పర్యాటక ప్రాంతాలను కలుపుతూ ఒక ప్రత్యేక 'టూరిజం సర్క్యూట్' ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. పర్యాటకులు స్వయంగా బొమ్మల తయారీని చూసి ఆనందించేలా ఇక్కడ ఒక 'ఎక్స్పీరియన్స్ సెంటర్'ను అభివృద్ధి చేస్తామన్నారు. జీఐ (ఎఐ) ట్యాగ్ ద్వారా ఇప్పటికే గుర్తింపు పొందిన ఈ బొమ్మల తయారీదారులకు, శిల్పులకు ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందించేందుకు కృషి చేస్తామన్నారు.

ముగింపు వేడుకల్లో భాగంగా నిర్వహించిన బొమ్మల దర్బార్, తోలుబొమ్మలాట, కార్నివాల్ వంటి కార్యక్రమాలను మంత్రి ఆసక్తిగా తిలకించారు. చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఉత్సవాలను విజయవంతం చేసిన జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, అధికారులు మరియు నిర్వాహకులను మంత్రి దుర్గేష్ ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం, సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లకు అవార్డులు ప్రదానం చేశారు.

అంతకుముందు మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ఆహ్వానం మేరకు స్థానిక టీడీపీ కార్యాలయానికి వెళ్లిన మంత్రి దుర్గేష్ కి కూటమి శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. ఇదే వేదికపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను నిర్వహించి, కేక్ కట్ చేసి మంత్రి దుర్గేష్ శుభాకాంక్షలు తెలిపారు.

### ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసా విజ్ఞప్తి

మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ, మంత్రి దుర్గేష్ నేతృత్వంలో రాష్ట్రంలో పర్యాటక రంగం దూసుకుపోతోందని కొనియాడారు. కొండపల్లి ఖిల్లాను మరింత అభివృద్ధి చేయాలని, భవిష్యత్తులో కొండపల్లి పేరుతో ప్రత్యేక నియోజకవర్గం ఏర్పాటును పరిశీలించాలని ప్రభుత్వాన్ని కోరుతామన్నారు. ఈ కార్యక్రమంలో నాటక రంగ అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జి. లక్ష్మీశ, సమాచార పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ విశ్వనాథన్, కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు, వివిధ శాఖల అధికారులు మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.













# ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు








మనం న్యూస్ కోడూరు ; నవ్యాంధ్రప్రదేశ్ పునర్నిర్మాణ రథసారథి చంద్రబాబు చంద్రబాబు జన్మదిన సందర్భంగా చలివేంద్రం ఏర్పాటు నవ్యాంధ్రప్రదేశ్ పునర్నిర్మాణ రథసారథి, అభివృద్ధి ప్రదాత, విజనరీ లీడర్ సీఎం చంద్రబాబు నాయుడని అవనిగడ్డ నియోజకవర్గ టీడీపీ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు అన్నారు సోమవారం చంద్రబాబు పుట్టినరోజు సందర్భంగా కోడూరు వంతెన సెంటర్లో మండల టీడీపీ అధ్యక్షులు బండె శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి, చలివేంద్రాన్ని కనపర్తి ప్రారంభించారు. 76 ఏళ్ల వయసులోనూ రాష్ట్రాభివృద్ధి కోసం అహర్నిశలూ కృషి చేస్తున్న గొప్ప విజనరీ లీడర్ చంద్రబాబు అని అభివర్ణించారు.అమరావతిని అజరామరం చేసి సంక్షోభంలో సైతం సంక్షేమ పథకాలు అందిస్తూ ముందుకెళ్తున్న సీఎం చంద్రబాబు నాయుడు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు.పెద్ద ఎత్తున టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# నవ్యాంధ్ర గమ్యాన్ని మార్చిన దార్శనికుడు నారా చంద్రబాబు నాయుడు

**తెలుగుదేశం పార్టీ పొలిటి బ్యూరో సభ్యులు ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)**

**జగ్గయ్యపేటలో అట్టహాసంగా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలు**



జగ్గయ్యపేట ఏప్రియ ల్ 20 మనం న్యూస్; నవ్యాంధ్ర గమ్యాన్ని మార్చిన దార్శనికుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ అన్నారు.

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి సారథి, జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, నవ్యాంధ్ర నిర్మాణ ప్రదాత, రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలు జగ్గయ్యపేట పట్టణంలో ఘనంగా నిర్వహిం చారు.

జగ్గయ్యపేట పట్టణంలోని బంగారు కోట్ల సెంటర్ వద్ద వినాయకుడి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం ర్యాలీగా బయలుదేరి ఎన్టీఆర్ సర్కిల్ వద్దకు చేరుకున్నారు. అక్కడ దివంగత మాజీ ముఖ్యమంత్రివర్యులు ఎన్టీ రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

అనంతరం శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

అనంతరం ర్యాలీగా అన్న క్యాంటీన్ వద్దకు చేరుకుని, అక్కడ పేదలు, కూలీలు కడుపునిండా భోజనం చేయగలిగే విధంగా కొనసాగుతున్న అన్న క్యాంటీన్ సేవలను కొనియాడారు.

ఈ సందర్భంగా హెరిటేజ్ సంస్థల అధిపతి నారా భువనేశ్వరి రాష్ట్రంలోని 269 అన్న క్యాంటీన్ల నిర్వహణ కోసం 76 లక్షల చెక్కును అందజేసిన విషయాన్ని గుర్తు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మాట్లాడుతూ

నవ్యాంధ్ర శిల్పి నారా చంద్రబాబు నాయుడు నేడు 76వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా, ఒక సాధారణ రైతు కుటుంబంలో పుట్టి విద్యార్థి నాయకుడిగా ప్రారంభమైన ఆయన ప్రయాణం, ఐదు దశాబ్దాల ప్రజాసేవతో అపూర్వమైనదిగా నిలిచిందన్నారు.

విజన్ 2020 ద్వారా ముందుచూపు చూపించిన ఆయన, నేటి ఐటీ అభివృద్ధి, హైటెక్ సిటీ, మైక్రోసాఫ్ట్ వంటి అంతర్జాతీయ సంస్థల స్థాపనతో తన దూరదృష్టిని నిరూపించారని తెలిపారు.

జన్మభూమి, డయల్ యువర్ సీఎం వంటి కార్యక్రమాలతో ప్రజల వద్దకు పాలనను తీసుకువచ్చిన ఘనత ఆయనదేనన్నారు.

విద్యుత్ సంస్కరణల ద్వారా 24 గంటల విద్యుత్, డ్వాక్రా సంఘాల ద్వారా మహిళా సాధికారత, విదేశీ విద్య పథకాల ద్వారా పేద విద్యార్థులకు అంతర్జాతీయ అవకాశాలు కల్పించి అనేక కుటుంబాల జీవితాలను మార్చారన్నారు.

ఇప్పటికీ 76 ఏళ్ల వయసులోనూ డేటా సెంటర్లు, క్వాంటం వ్యాలీ, గ్రీన్ ఎనర్జీ వంటి భవిష్యత్ ప్రాజెక్టులపై కృషి చేస్తూ రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నారని కొనియాడారు.

తన కుటుంబం కంటే పార్టీ కార్యకర్తలనే కుటుంబంగా భావించే మహానేత నారా చంద్రబాబు నాయుడు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు నెట్టెం శివరాం , తెలుగు నాడు అంగన్వాడి డ్వాక్రా సాధికార సంస్థ రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీత గారు,మార్కెట్ యార్డ్ చైర్మన్ మల్లెల సీతమ్మ , మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర పట్టణ, గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# కన్నుల పండుగగా మహా లక్ష్మీ ఇష్టి హోమం

మనం న్యూస్ కోడూరు: శ్రీమన్నారాయణ మహా యజ్ఞ కార్యక్రమంలో భాగంగా ఉల్లిపాలెం అభినవ మేల్కోట లో రెండవ రోజు అక్షయ తృతీయ సందర్భాన్ని పురస్కరించుకొని మహా లక్ష్మి ఇష్టి హోమా శ్రీ శ్రీ శ్రీ శ్రీ త్రిదండి అష్టాక్షరీ సంపత్ కుమార్ రామానుజ జీయర్ స్వామి వారు శ్రీ శ్రీ శ్రీ త్రిదండి బృందావన రామానుజ జీయర్ స్వామి వారు శ్రీ శ్రీ శ్రీ త్రిదండి శటగోపాముని రామానుజ జీయర్ స్వామి వార్ల ఆధ్వర్యంలో 30 మంది దంపతులచే శ్రీ మహాలక్ష్మి ఇష్టి హోమం వైభవంగా నిర్వహించారు ఇష్టి హోమం యజ్ఞకర్తలుగా బూరగడ్డ హరినాథ్ బాబు ఇందిరా దేవి దంపతులు వ్యవహరించారు ఈ కార్యక్రమంలో శ్రీమన్నారాయణ మహా యజ్ఞం కమిటీ సభ్యులు బూరగడ్డ హరినాథ్ బాబు, మద్దాలి ప్రసాద్, అన్నం సురేంద్రనాథ్ అన్నం యోగానందు జూపూడి సుభాష్ చంద్రబోస్ శ్రీ పాంచజన్య గీతా పారాయణం సౌగ సభ్యులు మరియు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విజన్తో ముందుకు నడిపిస్తున్న నేత చంద్రబాబు

గాంధీనగర్ -ఏప్రిల్ 20(మనం న్యూస్): విజన్ తో నడిపిస్తున్న ఏకైక నాయకుడు రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు మాత్రమేనని నగర ఉపాధ్యక్షుడు కొట్టేటి హనుమంతరావు, డివిజన్ అధ్యక్షుడు బూదాల నంద కుమారి అన్నారు. సోమవారం విజయవాడ పెజ్జోనిపేట 35వ డివిజన్ లో టీడీపీ నేతలు సయ్యద్ ఖాదర్ హుస్సేన్, ఫయాజ్ హుస్సేన్ ఆధ్వర్యంలో చంద్రబాబు పుట్టిన రోజు ఘనంగా జరిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నగర ఉపాధ్యక్షులు కొట్టేటి హనుమంతరావు, డివిజన్ అధ్యక్షురాలు బూదాల నంద కుమారి నారా చంద్రబాబు నాయకత్వం రాష్ట్ర అభివృద్ధికి మార్గదర్శకంగా నిలుస్తోందన్నారు. సాంకేతికత ఆధారంగా పాలనను ముందుకు తీసుకెళ్లడంలో ఆయన చూపిస్తున్న దూరదృష్టి ప్రశంసనీయమని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని పెట్టుబడులకు ఆకర్షించే విధంగా పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి చేయడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారని చెప్పారు.

అలాగే గ్రామీణాభివృద్ధి, మౌలిక వసతుల విస్తరణ, యువతకు ఉపాధి అవకాశాల కల్పనలో ఆయన ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తున్నాయని తెలిపారు. సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమన్వయంతో అమలు చేస్తూ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్న నాయకుడు చంద్రబాబు నాయుడు అని కొనియాడారు.

రాష్ట్ర భవిష్యత్తు దృష్ట్యా ఆయన చేపడుతున్న ప్రణాళికలు దీర్ఘకాల ప్రయోజనాలను అందిస్తాయని, ప్రజల విశ్వాసాన్ని మరింతగా నిలబెట్టుకుంటారని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం కేక్ కట్ చేసి వేడుకలు జరిపారు. స్థానికులకు మిఠాయి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 34వ డివిజన్ అధ్యక్షులు కొండ అంకయ్య, షేక్ ముజీబ్, దుర్గా, ఎలమంచిలి ప్రసాద్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## దార్శనికుడుకి జన్మదిన వందనం జయహో చంద్రన్న

మైలవరం ఏప్రిల్ 20 మనం న్యూస్: స్థానిక మండలం వెల్వడం గ్రామంలో చంద్రన్న జన్మదినం సందర్భంగా నియోజవర్గ శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ఆదేశానుసారం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో కచేరి చావిడి వద్ద రాష్ట్ర తెలుగుదేశం పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి నియోజవర్గ మాజీ ఇంచార్జ్ కోమటి సుధాకర రావు మరియు కమిటి సభ్యులు కేక్ కట్ చేసి అమరావతి అమరేంద్రుడికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మిన్నంటిన సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు

**అన్నా క్యాంటీన్ వద్ద కేకు కటింగ్ లో పాల్గొన్న ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు**



మైలవరం ఏప్రిల్ 20 మనం న్యూస్:; ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 76వ జన్మదిన వేడుకలు పట్టణంలో మిన్నంటాయి. అన్న క్యాంటీన్ వద్ద కూటమి కుటుంబ సభ్యులు భారీ కేకును ఏర్పాటు చేసి ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు చేత కట్ చేయించారు. ఈ సందర్భంగా బాణసంచాను కాల్చారు. నియోజకవర్గ వ్యాప్తంగా పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. గ్రామాల్లో ప్రధాన కూడళ్ల వద్ద కేకులు కట్ చేసి జై చంద్రబాబు అంటూ హర్షాన్ని వ్యక్తం చేశారు. కేక్ కట్ చేసిన అనంతరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ పేదల కడుపు నింపే అన్న క్యాంటీన్ లాంటి బృహత్తరమైన కార్యక్రమం సీఎం చంద్రబాబు ఆలోచనలలో నుంచి ఉద్భవించిందన్నారు. నేడు సీఎం చంద్రబాబు జన్మదినం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని అన్న క్యాంటీన్లలో భోజనం నిమిత్తం రూ.76 లక్షలను అమ్మ భువనేశ్వరి విరాళంగా ఇచ్చారన్నారు. రాష్ట్రాన్ని ప్రగతి పథంలో పయనింప చేస్తున్న సీఎం చంద్రబాబు సంపూర్ణ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అనంతరం అన్న క్యాంటీన్లో ఆహారాన్ని వడ్డించారు. నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), కూటమి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# అగ్రవర్ణాల వారు మతం మారితే పోని కుల హోదా.. దళితులు మారితేనే రద్దవుతుందా?

**– ఎంఆర్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ**



గాంధీనగర్ ఏప్రిల్ 20: మనం న్యూస్ సోమవారం గాంధీనగర్ ప్రెస్ క్లబ్ లో రాష్ట్ర కో కన్వీనర్ మానికొండ శ్రీధర్ మాదిగ అధ్యక్షతన పత్రికా సమావేశం జరిగింది. మతం మారినంత మాత్రాన దళితుల సామాజిక హోదా మారుతుందనేది ఒక అపోహ మాత్రమేనని, క్షేత్రస్థాయిలో అంటరానితనం, వివక్ష నేటికీ కొనసాగుతూనే ఉన్నాయని ఎంఆర్పిఎస్ పక్షాన మేము తీవ్రంగా నిరసిస్తున్నామని తెలిపారు. ఎంఆర్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ మాట్లాడుతూ.... భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ మనకు ప్రసాదించిన రాజ్యాంగ హక్కులను, కేవలం మతం పేరుతో కాలరాయడం అత్యంత దుర్మార్గమైన చర్య అని అన్నారు. ఈ దేశంలో బ్రాహ్మణులు, కమ్మలు, కాపులు లేదా రెడ్డి సామాజిక వర్గాల వారు మతం మారినప్పుడు వారి అగ్ర కుల హోదా పోనప్పుడు, వారి సామాజిక గుర్తింపు మారనప్పుడు, కేవలం దళితులు మతం మారినప్పుడు మాత్రమే ఎస్సీ హోదా రద్దు చేయడం ముమ్మాటికీ వివక్షాపూరితమైన రాజ్యాంగ విరుద్ధమైన చర్య అన్నారు. కులం అనేది పుట్టుకతో వచ్చే సామాజిక ముద్ర అని, అది మతం మారినంత మాత్రాన తొలగిపోదని పాలకులు గుర్తించాలని అన్నారు. చారిత్రక ఆధారాలను పరిశీలిస్తే, గత 75 ఏళ్లుగా ప్రభుత్వం నియమించిన కాకా కలేల్కర్, కుమార పిళ్ళై, జస్టిస్ రంగనాథ్ మిశ్రా, సచార్, దేశ్ ముఖ్ వంటి అన్ని కమిషన్లు ఒకే మాటను స్పష్టం చేశాయని, మతం మారినా దళితుల ఆర్థిక, సామాజిక స్థితిగతుల్లో మార్పు రాలేదు, వారిపై అంటరానితనం కొనసాగుతూనే ఉందన్నారు. ఈ శాస్త్రీయ నివేదికలను పక్కన పెట్టి, 1950 నాటి రాష్ట్రపతి ఉత్తర్వును సాకుగా చూపి దళిత క్రైస్తవులకు అన్యాయం చేయడం రాజ్యాంగంలోని ఆర్టికల్ 14, 15, 25 కల్పించిన సమానత్వానికి, మత స్వేచ్ఛకు విరుద్ధం అని అన్నారు. ప్రస్తుతం జస్టిస్ కె.జి. బాలకృష్ణన్ కమిషన్ నిర్వహిస్తున్న అధ్యయనం మా హక్కుల సాధనకు ఆఖరి అవకాశమని, నాలుగేళ్లుగా జరుగుతున్న ఈ పరిశీలనలో దళిత క్రైస్తవుల వాస్తవ స్థితిగతులను బలంగా నిరూపించేందుకు మేము సిద్ధంగా ఉన్నామని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించి దళిత క్రైస్తవులకు పూర్తిస్థాయి రక్షణ కల్పించాలని, వారిని ఎస్సీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేస్తూ, ఈ పోరాటంలో అన్ని ప్రజా సంఘాలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కో కన్వీనర్లు, ఏటుకూరి విజయ మాదిగ, గుండాల ఆనంద్ మాదిగ, ఎన్టీఆర్ జిల్లా కన్వీనర్ కనకపుటి వెంకటరత్నం మాదిగ, జిల్లా ప్రసాద్ మాదిగ, అర్బన్ నాయకులు మాతంగి సంజయ్ మాదిగ, గద్దల కొండ మాదిగ, వర్ల బాండ్ మాదిగ, బద్దేటి రాజు మాదిగ, ఆదామ్ మాదిగ, పేరుపాగు బాబు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# కొమ్మారెడ్డి కిరణ్ ఆధ్వర్యంలో ఘనంగా సిఎం చంద్రబాబు నాయుడు పుట్టిన రోజు వేడుకలు

**4 చలి వేంద్రాలు ప్రారంభం**
**500 మంది పేదలకు చీరలు పంపిణీ చేసిన కొమ్మారెడ్డి కిరణ్**
**76 కెజిల కేక్ కట్ చేసి సిఎం చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలిపిన టీడీపీ నేతలు**
**గుండిమెడ నుండి ప్రాతురు క్రాస్ రోడ్డు వరకు భారీ ఆటో,బైక్ ర్యాలీ**





తాడేపల్లి, ఏప్రిల్ 20, మనం న్యూస్: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్భంగా టీడీపీ తాడేపల్లి మండల మాజీ అధ్యక్షులు, నియోజకవర్గ సీనియర్ నాయకులు కొమ్మారెడ్డి కిరణ్ ఆధ్వర్యంలో సోమవారం ప్రాతురు క్రాస్ రోడ్డు సిఎం చంద్రబాబు నాయుడు పుట్టిన రోజువేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా గుండిమెడ నుంచి ప్రాతురు క్రాస్ రోడ్డు వరకు కొమ్మారెడ్డి కిరణ్ ఆధ్వర్యంలో భారీ ఆటో,బైక్ ర్యాలీ నిర్వహించారు.అనంతరం 76 కెజిల కేక్ ను టీడీపీ

రాష్ట్ర పొలిట్ బ్యోరో సభ్యులు గుత్తికొండ ధనుంజయరావు, రాష్ట్ర అగ్రి మిషన్ వైస్ చైర్మన్ మర్రి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని కేక్ కట్ చేసి చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం 500 మంది పేదలకు చీరలు పంపిణీ చేశారు.అనంతరం ప్రాతూర్ రోడ్డు,తాడేపల్లి అండర్పాస్,సీతానగరం విజయవాడ క్లబ్ రోడ్డు లో ఏర్పాటుచేసిన నాలుగు చలివేంద్రాలని ప్రారంభించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి కలిగిన నాయకుడిగా దేశవ్యాప్తంగా గుర్తింపు పొందారని అన్నారు.ప్రజల సంక్షేమాన్ని ఎప్పుడూ ముందుంచే నాయకుడిగా చంద్రబాబు అన్నారు. రాష్ట్ర అభివృద్ధి నడిపించాలని సంకల్పంతో ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని అన్నారు. వారికి నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. టిడిపి నియోజకవర్గ నాయకులు కొమ్మారెడ్డి కిరణ్ మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి పథంలో నడవాలని నిరంతరం సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా పెట్టుకుని ముఖ్యమంత్రి పని చేస్తున్నారని అన్నారు. వారి పుట్టినరోజు సందర్భంగా వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో

శ్రీశైలం దేవస్థానట్రస్ట్ బోర్డు మెంబెర్ శంకర్ శెట్టి పిచ్చయ్య,రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు దోప్పలపూడి జ్యోతి బస్,గుంటూరు జిల్లా అధికార ప్రతినిధి కాసింఖాన్, గుంటూరు జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు కళ్ళం రాజశేఖర్ రెడ్డి, తెలుగు యువత గుంటూరు పార్లమెంట్ ఉపాధ్యాక్షులు జంగాల వెంకటేష్,తాడేపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దాసరి కృష్ణ, మండల ఉపాధ్యక్షులు గుండిమెడ రమేష్ బాబు,మంగళగిరి నియోజకవర్గ టి ఎన్ ఎస్ యఫ్ అధ్యక్షులు రాయపూడి కిరణ్, నియోజకవర్గ అధికార ప్రతినిధి నలిబోయిన శ్రీనివాసరావు, తాడేపల్లి మండలం మహిళా అధ్యక్షురాలు కృష్ణ వందన, గుండిమెడ గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చిగురుపాటి సుబ్బారావు, చిర్రావూరు గ్రామ పార్టీ అధ్యక్షులు కాసరగడ్డ శ్రీనివాసరావు, బెజ్జం రామకృష్ణ,కుంచనపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు కానుగోలు కోటేశ్వరరావు, తెలుగు యువత నాయకులు కొల్లి సురేష్, పాటిబండ్ల వెంకటేశ్వరావు, మొక్కపాటి ఏసు ప్రసాద్, మొక్కపాటి నాని,అనుమోలు వీరాంజనేయ ప్రసాద్, అనుమోలు సాంబశివరావు,తదితరులు పాల్గొన్నారు.

# కుంచనపల్లిలో ఘనంగా చంద్రబాబు పుట్టిన రోజు వేడుకలు

**కేక్ కట్ చేసి సిఎం చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలిపిన అమరా సుబ్బారావు**

తాడేపల్లి, ఏప్రిల్ 20, మనం న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు జన్మదినాన్ని పురస్కరించుకొని ఎంటిఎంసి పరిధిలోని కుంచనపల్లి టీడీపీ కార్యాలయం ఘనంగా కేక్ కటింగ్ కార్యక్రమం కుంచనపల్లి గ్రామ టీడీపీ అధ్యక్షులు కానుగోలు కోటేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా అమరా సుబ్బారావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి దీర్ఘాయుష్షు, ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ,జనసేన నాయకులు కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# వేసవి తీవ్రత దృష్ట్యా చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి

**జిల్లా కలెక్టర్ సి.యం.సాయి కాంత్ వర్మ.**

గుంటూరు, ఏప్రిల్ 20 : (మనం న్యూస్ ప్రతినిధి) వేసవి తీవ్రత దృష్ట్యా చలివేంద్రాలు విస్తృతంగా ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ సి.యం.సాయి కాంత్ వర్మ అధికారులను ఆదేశించారు. వేసవి తీవ్రత పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా అధికారులను ఆదేశించారు. వేసవి తీవ్రత పట్ల సంబంధిత అధికారులతో సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 45 డిగ్రీలకు పైబడి ఉష్ణోగ్రతలు నమోదు అయ్యే అవకాశాలు ఉన్నాయని చెప్పారు. ప్రతీ శాఖలో నోడల్ అధికారిని నియమించి పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు చలివేంద్రియాలు ఏర్పాటు చేయాలని సూచించారు. మండల, జిల్లా కార్యాలయాల్లోనూ చలివేంద్రియాలు ఏర్పాటు చేయాలని సూచించారు. జనకూడలి ప్రదేశాల్లోనూ, ఇతర అవసరమైన ప్రాంతాల్లో చలివేంద్రియాలు ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు.



**తాగు నీటి ఎద్దడి తలెత్తరాదు**

తాగు నీటి ఎద్దడి ఏ గ్రామంలోను తలెత్తరాదని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాలో తాగునీటి సమస్య ఏర్పడే గ్రామాలు గుర్తించాలని, అటువంటి గ్రామాల్లో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బోర్లను 24 గంటలలో మరమ్మతులు పూర్తి చేయుటకు అవసరమైన విడి పరికరాలు సిద్ధంగా పెట్టాలని ఆదేశించారు. పశువులకు, వీధి కుక్కలకు కూడా తాగునీటిని లభ్యంగా ఉంచాలని సూచించారు. తాగు నీటి నాణ్యత పరీక్షలు ప్రతీ రోజూ చేయాలని ఆదేశించారు. అతిసార కేసులు తలెత్తితే మున్సిపల్ కమిషనర్ లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు బాధ్యత వహిస్తారని చెప్పారు. పైపు లైన్ల ద్వారా వెలుగుతున్న తాగు నీరు ఎక్కడా కలుషితం కాకుండా తక్షణం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తాగు నీటి పైపు లైన్లు మురుగు నీటి కాలువల గుండా వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని, ధ్రువీకరించాలని అన్నారు. అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉంటాయని, అగ్నిమాపక శాఖ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.



**వడ దెబ్బపై ప్రజల్లో అవగాహన అవసరం**

వడ దెబ్బపై ప్రజల్లో అవగాహన అవసరమని, ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని చెప్పారు. వడ దెబ్బకు గురి కాకూడదని అందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించాలని చెప్పారు. ఎండలు పెరుగుతున్న నేపథ్యంలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు అత్యవసర పనులు ఉంటే మినహా ఎవరు బయటకు రావద్దని విజ్ఞప్తి చేశారు. అత్యవసర పనులకు బయటకు వస్తే గొడుగు ఉపయోగించాలని, వదులు దుస్తులు ధరించాలని, తగినంత నీటిని తాగాలని సూచించారు. చిన్నారులు, వయసు మీరినవారు బయటకు వెళ్లకుండా కుటుంబ సభ్యులు చూడాలని చెప్పారు. డీ హైడ్రేషన్ కు గురికాకుండా అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

**నీడను కల్పించాలి**

ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద వాహన చోదకులు కొంత సేపు నిలువ వలసి ఉంటుందని, వారికి నీడను కల్పించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఉపాధి హామీ వేతనదారులు, భవన నిర్మాణ కార్మికులు తీవ్రమైన ఎండలో పని చేయకుండా తగిన పర్యవేక్షణ చేయాలని జిల్లా నీటి యాజమాన్య సంస్థ, కార్మిక శాఖ అధికారులను ఆదేశించారు. చలివేంద్రియాలు ఏర్పాటు చేయాలని, మజ్జిగ వంటి ఏర్పాట్లు చేయుటకు చర్యలు తీసుకోవాలని కోరారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ కె.మయూర్ అశోక్, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజావలి,

గుంటూరు నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు,తెనాలి ఇన్ ఛార్జ్ సబ్ కలెక్టర్ లక్ష్మి కుమారి,

రెవిన్యూ డివిజనల్ అధికారి కె.శ్రీనివాస రావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వి.జ్యోతి బసు, జిల్లా విద్యా శాఖ అధికారి డా.షేక్ సలీం భాషా, జలవనరుల శాఖ పర్యవేక్షక ఇంజనీర్ వెంకట రత్నం, జిల్లా పౌర సరఫరాల అధికారి పి.కోమలి పద్మ, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ వి.విజయ లక్ష్మి, జిల్లా పరిషత్ డిప్యూటీ సీ.ఇ.ఓ సి.హెచ్.కృష్ణ, కార్మిక శాఖ ఉప కమిషనర్ ఎ.గాయత్రి దేవి,జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి.శంకర్,వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ ఎం.పద్మావతి, జిల్లా పంచాయతీ అధికారి బి.వి. నాగ సాయి కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు





మైలవరం ఏప్రిల్ 20 మనం న్యూస్: స్థానిక మండలంలోని పంచాయతీ సర్కిల్ లోని గల నందమూరి తారక రామారావు విగ్రహం వద్ద ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ఆదేశాల మేరకు నియోజక వర్గ తెలుగు యువత అధ్యక్షులు లంక లితీష్ మరియు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను తెలుగుదేశం పార్టీ అభిమానుల మధ్య భారీ కేక్ కటింగ్ తో అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, తెలుగుదేశం పార్టీ అభిమానులు, తెలుగు యువత భారీ సంఖ్యలో పాల్గొన్నారు.





## చలివేంద్రము లో మజ్జిగ పంపిణీ దాత గురాల వెంకట కోటేశ్వర రెడ్డి

మైలవరం ఏప్రిల్ 20 మనం న్యూస్: స్థానిక మండలం వెల్వడం సెంటర్ లో లకిరెడ్డి పాపులమ్మ మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు 1987-1992 సంవత్సరాలలో 6 నుండి 10 వతరగతి వరకు చదువుకొన్న పూర్వపు విద్యార్థుల సంఘం సహకారముతో వెల్వడం మెయిన్ సెంటర్ నందు నిర్వహిస్తున్న కూలింగ్ మంచి నీటి చలివేంద్రం వద్ద ఈ రోజు అక్షయ తృతీయ పండగను పురస్కరించుకొని ఉదయం 10గంటల నుండి సుమారు 800 మంది కి పైగా మజ్జిగ పంపిణీ చేయడం జరిగిందని విద్యార్థి సంఘం నాయకులు గూడూరు నాగి రెడ్డి తెలిపారు. స్వర్గీయ వేమిరెడ్డి వెంకట రెడ్డి జ్ఞాపకార్థం వారి మేనల్లుడు గురాల వెంకట కోటేశ్వర రెడ్డి సహకారం తో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా దాత గురాల వెంకట కోటేశ్వర రెడ్డి, గోపాలం మాస్టారు, సి.చ్ శ్రీనివాసరావు విచ్చేసి మజ్జిగ పంపిణీ ని గావించారు. ఈ సందర్భంగా కోటేశ్వర రెడ్డి మాట్లాడుతూ పూర్వ విద్యార్థులందరూ కలసి వేసవి కాలం లో రోజు చల్లటి మంచి నీటి చలివేంద్రం తో పాటు దాతల సహకారంతో మజ్జిగ పంపిణీ చేయడం చాలా అభినందనీయం అని అన్నారు. గోపాలం మాస్టారు మాట్లాడుతూ పూర్వ విద్యార్థులందరిని ఒక తాటిపైకి తీసుకొచ్చి ఇటువంటి మంచి కార్యక్రమాన్ని నిర్వహించడంలో గూడూరు నాగిరెడ్డి కృషి చాలా గొప్పదని కొనియాడారు. మజ్జిగ పంపిణీ చేయడానికి దాతలు ముందుకు వస్తే ప్రతి రోజు నిర్వహిస్తామని పూర్వపు విద్యార్థి సంఘం నాయకులు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సబ్ బ్రాంచ్ సెక్రటరీ మరియు ట్రెజరర్ గూడూరు నాగి రెడ్డి తెలియజేసారు. మజ్జిగ పంపిణీకి ఆర్థిక సహకారం అందించిన గురాల వెంకట కోటేశ్వర రెడ్డిని గూడూరు నాగి రెడ్డి అభినందించారు. గ్రామస్తులు, టిప్పర్ లారీల వారు, ఆర్ టి సి బస్సు, ఆటోలలో ప్రయాణించే వారు మజ్జిగ తాగి దాహార్తి తీర్చుకొన్నారన్నారు.



## పశ్చిమ ఇబ్రహీంపట్నంలో ఘనంగా సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు

ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 20, (మనం న్యూస్): ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదినోత్సవాన్ని ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. పశ్చిమ ఇబ్రహీంపట్నంలో పండుగ వాతావరణంలో కూటమి నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ముఖ్యమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పాల్గొని వేడుకలను ప్రారంభించారు. అనంతరం స్థానిక ఎంపీయూపీ పాఠశాలలో దాతల సహకారంతో నిర్మించిన కొత్త తరగతి గది మరియు ఆర్వో వాటర్ ప్లాంట్ను ఎమ్మెల్యే ప్రారంభించారు. సేవా కార్యక్రమాలు నిర్వహించిన దాతలు, నిర్వాహకులను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రాష్ట్ర అభివృద్ధికి దార్శనిక నాయకుడైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కూటమి కుటుంబ సభ్యులు, స్థానిక నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## వల్లభనేని వెంకట్రావు ఆధ్వర్యంలో ఘనంగా సిఎం చంద్రబాబు నాయుడు పుట్టిన రోజు వేడుకలు

తాడేపల్లి, ఏప్రిల్ 20, మనం న్యూస్: నవ్యాంధ్ర రూపశిల్పి, అమరావతి రాజధాని సృష్టికర్త, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకలు సోమవారం తాడేపల్లి టీడీపీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వెంకట్రావు మాట్లాడుతూ దేశ రాజకీయాల్లోనే అత్యంత అనుభవజ్ఞుడైన నాయకుడిగా సంక్షేమం అభివృద్ధిని సమపాళ్లలో నడిపిస్తున్న నాయకుడు చంద్రబాబు నాయుడు అని కొనియాడారు ప్రతి పేదవాడి ముఖంలో చిరునవ్వు చూడాలనే లక్ష్యంతో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని అన్నారు.సిఎంనారా చంద్రబాబు నాయుడు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## హెల్మెట్ పై అవగాహన కల్పిస్తున్న చిల్లకల్లు ఎస్ఐలు టి సూర్య శ్రీనివాస్ ,సాయి మణికంఠ



జగ్గయ్యపేట ఏప్రియల్ 20 మనం న్యూస్; హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదభరితమని హెల్మెట్ పై అవగాహన కల్పిస్తూ చిల్లకల్లు ఎస్ఐలు టి సూర్య శ్రీనివాస్ ,సాయి మణికంఠ లు జాతీయ రహదారిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. యన్.టి.ఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం చిల్లకల్లు పోలీసు స్టేషన్ పరిధిలో ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు ఆదేశాల మేరకు విజయవాడ రూరల్ డిసిపి లక్ష్మీనారాయణ , నందిగామ ఏసిపి శ్రీనివాసరావు, సూచనలతో జగ్గయ్యపేట సిఐ పి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో చిల్లకల్లు ఎస్సై సూర్య శ్రీనివాస్ సాయి మణికంఠ వత్సవాయి రోడ్డులో వెళ్ళే హెల్మెట్ లేని ద్విచక్ర వాహనాలను నడిపే వారిని చిల్లకల్లు పోలీసు యస్ఐ లు , సిబ్బంది ఆపి,వారికి హెల్మెట్ పై వాహనదారులకు అవగాహన కల్పించడం జరిగింది.హెల్మెట్ లేని వాహనదారులతో హెల్మెట్ ధరింపజేయడం జరిగింది. హెల్మెట్ ఉపయోగం రోడ్డు భద్రత గురించి ద్విచక్ర వాహన దారులకు వివరిస్తూ హెల్మెట్ గురించి రోడ్డు ప్రమాదాల గురించి క్లుప్తంగా వివరించారు. వాహనదారులు మా గురించి పట్టించుకోని మా ప్రాణాలు గురించి వివరంగా చెప్పినందుకు ఎస్ఐ లకు ధన్యవాదాలు తెలిపారు . ఈ కార్యక్రమంలో చిల్లకల్లు యస్ఐ సూర్య శ్రీనివాస్,యస్ఐ 2 మణికంఠ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కరమే లక్ష్యం

**నేరుగా అర్జీదారుతో మాట్లాడుతున్న కలెక్టర్ సాయి కాంత్ వర్మ.**



గుంటూరు, ఏప్రిల్ 20 :( మనం న్యూస్ ప్రతినిధి): అర్జీ దారుల న్యాయబద్ధమైన సమస్యలు పరిష్కారమే లక్ష్యంగా, ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్)లో అర్జీలు సమర్పించినవారితో నేరుగా మాట్లాడుతున్నానని జిల్లా కలెక్టర్ సి.యం.సాయి కాంత్ వర్మ తెలిపారు. సోమవారం ఎస్.ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్)లో భాగంగా జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజా వలి లతో కలసి జిల్లా కలెక్టర్ అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధికారులు స్వయంగా అర్జీదారుతో మాట్లాడి వారి సమస్యపై స్పష్టమైన అవగాహన పొంది పరిష్కారం చేయాలన్నారు. అర్జీకి నాణ్యమైన పరిష్కారం నిర్దేశిత సమయం కంటే ముందుగానే చూపాలని స్పష్టం చేశారు. ప్రతీ అధికారి ప్రతి రోజూ కనీసం కొంత సమయం పి.జి.ఆర్.ఎస్ అర్జీలు పరిష్కారానికి కేటాయించాలని సూచించారు. అర్జీదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని, వారికి స్పష్టమైన వివరణ ఇవ్వాలని అన్నారు. పి.జి.ఆర్.ఎస్ అర్జీల పరిష్కారం జరుగుతున్న తీరుపై ఒక ఆడిట్ బృందాన్ని నియమిస్తామని తెలిపారు.

**శాఖల వారీ సేవలు త్వరగా అందాలి**

శాఖల వారీగా ప్రజలకు అందిస్తున్న సేవలు సకాలంలో అందించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

దివ్యాంగుల వద్దకు నేరుగా వెళ్లి అర్జీలు స్వీకరణ



ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్)కు అర్జీలు సమర్పించుటకు వచ్చిన దివ్యాంగుల వద్దకు జిల్లా కలెక్టర్ నేరుగా వెళ్లి అర్జీలు స్వీకరించారు.

జిల్లాలో పి.జి.ఆర్.ఎస్ కు మొత్తం 435 అర్జీలు అందాయి. అందులో జిల్లా కలెక్టర్ నేతృత్వంలో జరిగిన పి.జి.ఆర్.ఎస్ కు 203, పోలీస్ సూపరింటెండెంట్ పి.జి.ఆర్.ఎస్ కు 146 అర్జీలు, గుంటూరు రెవిన్యూ డివిజన్ పరిధిలో 6 అర్జీలు, తెనాలి రెవిన్యూ డివిజన్ పరిధిలో 25 అర్జీలు, గుంటూరు నగర పాలక సంస్థకు 49, మిగిలిన మున్సిపాలిటీల పరిధిలో 6 అర్జీలు అందాయి₹

అందిన కొన్ని అర్జీల వివరాలు.ఫిరంగిపురం మండలం నుదురుపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆఫీసు సబార్డినేట్ గా విధులు నిర్వహిస్తున్న దాసరి కోటేశ్వరమ్మ తనకు పదోన్నతి కల్పించాలని కోరుతూ అర్జీని సమర్పించారు.తెనాలి మండలం గోలకటూరు గ్రామానికి చెందిన గోపాల కృష్ణ అర్జీ సమర్పిస్తూ గ్రామంలో సమస్యలు పరిష్కరించాలని కోరారు. మంగళగిరి మండలం నూతక్కి గ్రామానికి చెందిన లక్ష్మి రెడ్డి పొలం ఆక్రమణలను నిరోధించాలని కోరుతూ అర్జీని సమర్పించారు. గుంటూరు పట్టణం అంకమ్మ నగర్ 3వ లైన్ కు చెందిన అజయ్ కుమార్ తన హౌస్ మ్యాపింగ్ చేయాలని కోరుతూ అర్జీని సమర్పించారు.దుగ్గిరాల మండలం దేవేంద్రపాడు గ్రామానికి చెందిన డి.అన్వర్ అర్జీని సమర్పిస్తూ దేవేంద్రపాడు బ్రిడ్జిపై వాహనాలు విపరీతమైన రద్దీ ఉందని, నియంత్రణకు చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ గంగ రాజు,జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వి.జ్యోతి బసు,జిల్లా పంచాయతీ అధికారి బి.వి. నాగ సాయి కుమార్,డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ వి. విజయ లక్ష్మి, పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు కె.వి.వి సత్యనారాయణ, ఉద్యాన శాఖ ఉప సంచాలకులు రవీంద్ర బాబు,జిల్లా ఉపాధి కల్పన అధికారి డి.దుర్గా భాయి,జిల్లా విద్యా శాఖ అధికారి డా.షేక్ సలీం భాషా, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి.శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# జలధార - జలహారతి కార్యక్రమా ల సమీక్ష సమావేశంలో పాల్గొన్న శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్




ఏప్రియల్ 20 మనం న్యూస్ ; జగ్గయ్యపేట మండలం చిల్లకల్లు, పెనుగంచిప్రోలు మండల పరిషత్ కార్యాలయాలలో ఇరిగేషన్ అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించిన జలధార - జలహారతి కార్యక్రమ సమీక్ష సమావేశానికి శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య) ముఖ్య అతిథిగా హాజరయ్యారు. చిల్లకల్లు మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ముఖ్యంగా మండలంలోని అన్ని గ్రామాల్లో వేసవి కాలంలో నీటి ఎద్దడి లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలనే అంశంపై విస్తృతంగా చర్చించారు. చెరువుల పూడికతీత, ఎండిపోయిన చెరువుల పునరుద్ధరణ వంటి పనులను ఎలా చేపట్టాలనే దానిపై అధికారులు సమగ్రంగా సమీక్ష నిర్వహించారు.

మండలంలోని ఏ గ్రామాల్లో నీటి కొరత ఉన్నదో గుర్తించి, వాటిపై ఎంఎన్ఆర్ఈజిఎస్ ద్వారా పరిశీలన చేసి పూర్తి స్థాయి నివేదిక తయారు చేసి జిల్లా కలెక్టర్ కి పంపించాలని సూచించారు. కలెక్టర్ ఆ నివేదికను పరిశీలించి అత్యవసర ప్రాధాన్యత ఉన్న పనులను మంజూరు చేయడంతో పాటు, మంజూరు అయిన వెంటనే పనులను ప్రారంభిస్తామని అధికారులు తెలిపారు.

ఈ సందర్భంగా శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య) మాట్లాడుతూ, మండలంలోని ప్రతి గ్రామాన్ని సమగ్రంగా పరిశీలించి ఎక్కడా నీటి ఎద్దడి లేకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో మండల అధికారులు మరియు తెదేపా నాయకులు పాల్గొన్నారు.

**పెనుగంచిప్రోలు లో**

పెనుగంచిప్రోలు మండల పరిషత్ కార్యాలయంలో ఇరిగేషన్ అధికారుల ఆధ్వర్యంలో జరిగిన జల ధార-జలహారతి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పుట్టిన రోజు సందర్భంగా కార్యకర్తలు అభిమానుల సమక్షంలో ముందుగా కేకును కట్ చేసి మిఠాయిలను పంపిణీ చేశారు.

అనంతరం మండలంలోని గ్రామాల్లో వేసవి కాలంలో నీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అంశంపై అధికారులతో చర్చించారు. చెరువుల పూడికతీత , ఎండిపోయిన చెరువుల పునరుద్ధరణ వంటి పనులు ఎలా చేపట్టాలని దానిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు మరియు తెలుగుదేశం పార్టీ నేతలు పాల్గొన్నారు.

# 26న సెన్సస్ 5 కె రన్

**శుక్రవారం ఇంటింటి ప్రచారం చేయాలి.**
**జిల్లా కలెక్టర్ సి.యం.సాయి కాంత్ వర్మ.**



గుంటూరు, ఏప్రిల్ 20,(మనం న్యూస్) జనాభా గణనపై ప్రజల్లో అవగాహన కల్పించుటకు ఈ నెల 26న 'సెన్సస్ 5 కె రన్' నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సి.యం.సాయి కాంత్ వర్మ అధికారులను ఆదేశించారు. వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సోమవారం సమీక్షించారు. జిల్లాలో స్వీయ జన గణన అందరూ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తహసీల్దార్లు దీనిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రతి మండలంలో ఉపాధి హామీ పనులు జరిగే ప్రదేశాల్లో స్వీయ గణనకు శిక్షణ పొందిన సిబ్బందిని, స్వర్ణ గ్రామ కార్యాలయ సిబ్బందిని మ్యాపింగ్ చేయాలని, మంగళ వారం నాటికి జిల్లాలో గల రెండు లక్షలకు పైగా ఉన్న ఉపాధి వేతనదారుల స్వీయ గణన పూర్తి కావాలని ఆదేశించారు.

22వ తేదీన విద్యా సంస్థలలో, 23న అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలు, ఆశా వర్కర్లు, ఏ.ఎన్.ఎంలు, 24న గిరిజన ప్రాంతాలు, వారపు సంతలు, 25న పట్టణ ప్రాంతాల్లోని రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్లు, వృద్ధాశ్రమాలు,

27న పరిశ్రమలు, బ్యాంకులు, ప్రైవేటు సంస్థలు, 28న డ్వాక్రా సంఘాల సభ్యులు, 29న పోలీస్ సిబ్బంది, 30వ తేదీన ఉపాధి హామీ కూలీలకు రెండవ విడతగా స్వీయ గణన చేయాలని సూచించారు. స్వీయ గణన వలన మే ఒకటో తేదీ నుండి మే నెలాఖరు వరకు జరిగే గణన వేగవంతంగా జరుగుతుందని అన్నారు. జనాభా గణనపై హోర్డింగ్స్ ఏర్పాటు చేయాలని సూచించారు.

**పి.జి.ఆర్.ఎస్ అర్జీలు 12 గంటల లోగా పరిశీలించాలి**

ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్)లో అందిన అర్జీలు 12 గంటల లోగా పరిశీలించాలని ఆదేశించారు. నిర్దేశిత గడువు దాటిన వరకు పరిష్కరించకపోతే సంబంధిత జిల్లా అధికారి వివరణ ఇవ్వాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ కె.మయూర్ అశోక్, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజావలి, గుంటూరు నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, తెనాలి ఇన్ ఛార్జ్ సబ్ కలెక్టర్ లక్ష్మీ కుమారి, రెవిన్యూ డివిజనల్ అధికారి కె.శ్రీనివాస రావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వి.జ్యోతి బసు, జిల్లా విద్యా శాఖ అధికారి డా.షేక్ సలీం భాషా, జలవనరుల శాఖ పర్యవేక్షక ఇంజనీర్ వెంకట రత్నం, జిల్లా పౌర సరఫరాల అధికారి పి.కోమలి పద్మ, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ వి.విజయ లక్ష్మి, జిల్లా పరిషత్ డిప్యూటీ సీ.ఇ.ఓ సి.హెచ్.కృష్ణ, కార్మిక శాఖ ఉప కమిషనర్ ఎ.గాయత్రి దేవి, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి.శంకర్, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ ఎం.పద్మావతి, జిల్లా పంచాయతీ అధికారి బి.వి. నాగ సాయి కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## ట్రై సైకిల్‌లు పంపిణీ చేసిన కలెక్టర్

**సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోండి.**
**జిల్లా కలెక్టర్ సి.యం.సాయి కాంత్ వర్మ**

గుంటూరు, ఏప్రిల్ 20 : (మనం న్యూస్ ప్రతినిధి) దివ్యాంగులకు జిల్లా కలెక్టర్ సి.యం.సాయి కాంత్ వర్మ ఉపకరణాలను, ట్రై సైకిల్, వీల్ చైర్ లను పంపిణీ చేశారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్) నిర్వహిస్తున్న ఎస్.ఆర్ శంకరన్ సమావేశ మందిరం ప్రాంగణంలో విభిన్న ప్రతిభావంతులు శాఖ ఆధ్వర్యంలో సోమవారం ముగ్గురికి వీల్ చైర్ లు,ముగ్గురికి ట్రై సైకిల్ లను,ఇద్దరికీ వినికిడి ఉపకరణాలను పంపిణీ చేశారు. లబ్ధిదారులతో మాట్లాడి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజావలి,జిల్లా విభిన్న ప్రతిభావంతుల శాఖ సహాయ సంచాలకులు ఎన్.వెంకటరవణప్ప తదితరులు పాల్గొన్నారు.



## టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆధ్వర్యంలో నవశక నిర్మాత, ప్రజా నాయకుడు సిఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు



గుంటూరు ఏప్రిల్ 20 (మనం న్యూస్ ప్రతినిధి): గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో భాగంగా,చంద్రబాబు నాయుడు వయస్సును ప్రతిబింబించేలా 76 కేజీల భారీ కేక్ను ఎమ్మెల్యే గళ్ళా మాధవి కట్ చేసి అభిమానులకు, పార్టీ శ్రేణులకు స్వయంగా తినిపించారు. అనంతరం ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రజల కోసం ఏర్పాటు చేసిన మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే గళ్ళా మాధవి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ. అభినవ పూలే, నవశక నిర్మాతగా, ప్రజా నాయకుడిగా రాష్ట్ర అభివృద్ధికి నారా చంద్రబాబు నాయుడు సేవలు అమూల్యమని, ఐటీ రంగం నుండి క్వాంటం వ్యాలీ వరకు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన నాయకుడు నారా చంద్రబాబు నాయుడు అని ఎమ్మెల్యే గళ్ళా మాధవి కొనియాడారు.ప్రపంచవ్యాప్తంగా తెలుగు వారి ప్రతిష్ట పెరగడంలో ఆయన కీలక పాత్ర పోషించారని, అలాగే, నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీని మరింత కీర్తి ప్రతిష్టలతో ముందుకు తీసుకెళ్లిన మహానేతగా చంద్రబాబు నాయుడు ని అభివర్ణించారు.సీబీఎన్ అంటే కేర్ఫుల్లీ మేకింగ్ ద నేషన్ అంటూ ఆయన నాయకత్వాన్ని ప్రశంసించారు. ముఖ్యమంత్రి మరింత కాలం ఆయురారోగ్యాలతో జీవించి,ఆంధ్రప్రదేశ్ను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు.ఆయన నాయకత్వంలో పనిచేయడం తమ అదృష్టంగా భావిస్తున్నామని పేర్కొన్నారు.



## ఇస్రో యువికా యంగ్ సైంటిస్ట్ అవార్డ్-2026కు ఎంపికైన విద్యార్థినులను అభినందించిన కలెక్టర్



గుంటూరు, ఏప్రిల్ 20 : (మనం న్యూస్ ప్రతినిధి )జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మకంగా ఇస్రో నిర్వహించిన యువికా యంగ్ సైంటిస్ట్ అవార్డులకు ఎంపికైన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ సి.యం.సాయి కాంత్ వర్మ అభినందించారు. ఫిరంగిపురం మండలం వేములూరిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి ఇర్ల జ్యోతిర్మయి, వట్టిచెరుకూరు మండలం ముట్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని సుస్మితా చంద్ లు అవార్డుకు ఎంపికయ్యారు. విద్యార్థులు సోమవారం జిల్లా విద్యా శాఖ అధికారి డా.షేక్ సలీం భాషాతో కలసి కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ను మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ నుండి 14 మంది విద్యార్థులు ఇస్రో యంగ్ సైంటిస్ట్ అవార్డుకు ఎంపిక కాగా,వారిలో గుంటూరు జిల్లా నుండి ఇద్దరు ఎంపిక కావడం జిల్లాకు గర్వకారణం అని అన్నారు.జిల్లాకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత ఉన్నత అవార్డులు అందుకోవాలని ఆకాక్షించారు. విద్యార్థులకు మార్గదర్శకత్వం వహించిన ఉపాధ్యాయులు రామాంజనేయులు, శ్రీనివాస్, ముట్లూరు ప్రధానోపాధ్యాయులు జోస్ మేరీలను అభినందించారు. ఎంపికైన విద్యార్థులు మే 9 నుండి 23 వరకు శ్రీహరికోట షార్ కేంద్రంలో జరిగే యూనికా యంగ్ సైంటిస్ట్ ప్రోగ్రాంలో పాల్గొంటారని జిల్లా విద్యాశాఖాధికారి తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి షేక్ గౌసుల్ మీరా పాల్గొన్నారు.

## అధునాతన సౌకర్యాలతో సైబర్ క్రైమ్ పోలీసుస్టేషన్ కు పూజా నిర్వహించిన నగర పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు





విజయవాడ సెంట్రల్ ఏప్రిల్ 20 (మనం న్యూస్ )సూర్యారావు పేట పోలీసు స్టేషన్ పరిధిలోని విజయవాడ రైల్వే క్లబ్ ఎదురుగా ఉన్న సైబర్ క్రైమ్ పోలీసు స్టేషన్ ను సైబర్ క్రైమ్ డి.సి.పి. కృష్ణ ప్రసన్న. ఆద్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది. సదరు సైబర్ క్రైమ్ పోలీసు స్టేషన్ ను పండిట్ నెహ్రూ బస్ స్టాండ్ సమీపంలోని కృష్ణ లంక పోలీసు స్టేషన్ 3వ అంతస్థు నందు అత్యాదునిక సౌకర్యాలతో ఆధునీకరించి ఏర్పాటు చేయు నిమిత్తం. నగర పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు చేతులు మీదుగా పూజా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు తో పాటు, ఈస్ట్ జోన్ డి.సి.పి. కృష్ణ కాంత్ పటేల్ , సైబర్ క్రైమ్ డి.సి.ఎ. కృష్ణ ప్రసన్న , ట్రాఫిక్ డి.సి.పి. షిరీన్ బేగం , క్రైమ్ డి.సి.పి. తిరుమలేశ్వర రెడ్డి , అడ్మిన్ డి.సి.పి. కె.జి.వి.సరిత. రూరల్ డి.సి.పి. లక్ష్మి నారాయణ , సి.ఎస్.డబ్ల్యూ ఎస్.వి.డి.ప్రసాద్ , సైబర్ క్రైమ్ ఇన్ చార్జ్ ఏ.సి.పి. భాను ప్రకాష్ రెడ్డి , ఏ.సి.పి.గ, సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్లు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# వికలాంగులకు వీల్ చైర్లు పంపిణీ

గుంటూరు, ఏప్రిల్, 20,(మనం ప్రతినిధి); గుంటూరు జిల్లా పరిషత్ ప్రాంగణంలో రాష్ట్ర రాజధాని అమరావతి రూపశిల్పి మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్భంగా ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కత్తెర హెని క్రిస్టినా, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కత్తెర సురేష్ కుమార్ ఆధ్వర్యంలో వికలాంగులకు వీల్ చైర్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం సామాజిక బాధ్యతను ప్రతిబింబిస్తూ, అవసరమైన వారికి సహాయం అందించే దిశగా ముందడుగు వేసింది.ఈ సందర్భంగా కత్తెర దంపతులు మాట్లాడుతూ, నారా చంద్రబాబు నాయుడు 76 ఏళ్ల వయస్సులోనూ అపారమైన శ్రమతో ప్రజల కోసం కృషి చేస్తున్న అరుదైన నాయకుడని కొనియాడారు. ఉదయం 6 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు నిరంతరం ప్రజాసేవలో నిమగ్నమై ఉండే నాయకత్వం ఆయనదేనని పేర్కొన్నారు. గొప్ప విజనరీ లీడర్, ఒక ముందు చూపుతో పని చేసే వ్యక్తి ఎవరైనా ఉన్నారు అంటే ఆది చంద్రబాబు మాత్రమే అని అన్నారు. 28 ఏళ్లకే ఎమ్మెల్యే అవడం, ఆ తర్వాత మంత్రి, సుదీర్ఘ కాలం పాటు ముఖ్యమంత్రి గా చేసిన వ్యక్తి గా చరిత్ర లో ఆయన పేరు చిరకాలం ఉంటుందన్నారు. విద్యా రంగం లో నిరుద్యోగుల కొరకు కొన్ని లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు తీసుకువచ్చిన.

# భద్రత మరింత పటిష్టం

**బాంబ్ డిటెక్షన్ ఎక్విప్మెంట్ బ్లాక్ నిర్మాణానికి భూమి పూజ చేసిన పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు.**

విజయవాడ సెంట్రల్ ఏప్రిల్ 20 (మనం న్యూస్ )ఎన్టీఆర్ .జిల్లా పోలీసు కమిషనరేట్ పరిధిలో ప్రముఖులు, వి.వి.ఐ.పి.లు మరియు ముఖ్య వ్యక్తులు విచ్చేసే సమయంలో వారి భద్రత విషయంలో, వివిధ బందోబస్తులలో, నార్కోటిక్స్, నేర పరిశోధనలలో మరియు ప్రముఖుల పర్యటనలలో ఎటువంటి సంఘటనలు జరుగకుండా ప్రశాంతంగా జరిగేందుకు ముందస్తు



చర్యలలో భాగంగా ఎక్స్ప్లోజివ్స్ లను గుర్తించేందుకు తనిఖీలను నిర్వహించేందుకు శిక్షణ పొందిన సిబ్బందిచే సి.ఎస్.డబ్ల్యూ ఎస్.వి.డి.ప్రసాద్ ఆధ్వర్యంలో బాంబ్ డిటెక్షన్ బృందాలను ఉపయోగించడం జరుగుతుంది.

ఈ నేపధ్యంలో సిటీ ఆర్మడ్ రిజర్వ్ గ్రౌండ్ నందు బాంబ్ డిటెక్షన్ ఎక్విప్మెంట్ లను మరియు సిబ్బంది కోసం ఒక బ్లాక్ ను నిర్మించడానికి నగర పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు చేతుల మీదుగా భూమి పూజ నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో నగర పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు తో పాటు, ఈస్ట్ జోన్ డి.సి.పి. కృష్ణ కాంత్ పటేల్ , ట్రాఫిక్ డి.సి.పి. షిరీన్ బేగం , క్రైమ్ డి.సి.పి. తిరుమలేశ్వర రెడ్డి , అడ్మిన్ డి.సి.పి. కె.జి.వి.సరిత , రూరల్ డి.సి.పి. లక్ష్మి నారాయణ , సైబర్ క్రైమ్ డి.సి.పి. కృష్ణ ప్రసన్న , సి.ఎస్.డబ్ల్యూ ఎస్.వి.డి.ప్రసాద్ , ఏ.ఆర్. ఏ.డి.సి.పి. కె.కోటేశ్వర రావు , ఎ.సి.పి.లు, ఆర్.ఐ.లు, ఆర్.ఎస్.ఐ.లు ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆంధ్రులకు కష్టాల్లో గుర్తొచ్చే నాయకుడు చంద్రబాబు

## ఎన్టీఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు గద్దె అనురాధ



విజయవాడ తూర్పు ఏప్రిల్ 20( మనం న్యూస్ )ఇంట్లో కష్టం వస్తే దేవుడు ఎలా గుర్తుకు వస్తారో రాష్ట్ర ప్రజలుకు ఇబ్బందులు, కష్టాలు వచ్చిన ప్రతిసారి కూడా గుర్తుకువచ్చే నాయకుడు చంద్రబాబు నాయుడు అని ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గద్దె అనురాధ పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత,నారా చంద్రబాబు నాయుడు 76వ పుట్టినరోజు వేడుకలు విజయవాడ ఆటోనగర్ లోని ఎన్టీఆర్ జిల్లా టీడీపీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షురాలు గద్దె అనురాధ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గద్దె అనురాధ, ప్రధాన కార్యదర్శి చెన్నుబోయిన చిట్టిబాబు, గ్రంధాలయ సంస్థ చైర్మన్ ఎమ్. ఎస్. బేగ్ కేకు కట్ చేసి చంద్రబాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా గద్దె అనురాధ మాట్లాడుతూ చంద్రబాబు హయాంలో హైదరాబాద్ నగరాన్ని ఒక ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దారని, అలాగే నూతన రాజధాని అమరావతి నిర్మాణంలో ఆయన కృషి వెలకట్టలేనిదన్నారు. అన్న క్యాంటీన్ల ద్వార పేదలకు కేవలం 5 రూపాయలకే భోజనం అందిస్తున్న గొప్ప వ్యక్తి చంద్రబాబు అన్నారు. చంద్రబాబు కృషికి తోడుగా నారా భువనేశ్వరి అన్న కాంటీన్లకు రూ.76 లక్షలు అందజేసి, రాష్ట్ర వ్యాప్తంగా 269 అన్నా కాంటీన్లలో నేడు ఉచితంగా భోజనాన్ని అందించే ఏర్పాటు చేశారని తెలిపారు. వృద్ధులకు, దివ్యాంగులకు పెన్షన్లను పెంచి వారింట్లో పెద్ద కొడుకుగా చంద్రబాబు ఉన్నారన్నారు. తల్లికి వందనం ద్వార విద్యార్థులను చదివించుకునే తల్లులకు ఆర్థిక సహాయం అందిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రజలుకు ఇబ్బందులు, కష్టాలు వచ్చినప్పుడే చంద్రబాబు గొప్పతనం తెలుస్తుందని, తదుపరి జరిగే ఎన్నికల్లో వారి కష్టాలను తీర్చేందుకు చంద్రబాబును అధికారంలోకి తెచ్చుకోవడం అలవాటుగా మారిందన్నారు. కానీ చంద్రబాబు పాలన నిరంతరం కొనసాగితే అసలు కష్టాలే రావని ఇప్పటికీ రాష్ట్ర ప్రజలకు పూర్తిగా అర్థమైందని ఆ దిశగా ఆయన పాలనను మరో 10 ఏళ్ళు కొనసాగించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. అందరి దేవుళ్ళ దీవెనలు చంద్రబాబుకు ఉండాలని, తద్వారా రాష్ట్రానికి మరిన్ని సేవలు చంద్రబాబు అందించాలని గద్దె అనురాధ ఆకాంక్షించారు. టీడీపీ ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి, కొండపల్లి మున్సిపాలిటీ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు మాట్లాడుతూ ఎన్.టి. రామారావు గారు తెలుగు వారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పారని, వారిని ఆదర్శంగా తీసుకుని చంద్రబాబు నాయుడు ముందుకు సాగారని పేర్కొన్నారు. చంద్రబాబు ఒక విజనరీ లీడర్గా అభివర్ణిస్తూ, తెలుగు వారు సాఫ్ట్వేర్ మరియు ఇతర రంగాల్లో అంతర్జాతీయ స్థాయికి ఎదగడానికి చంద్రబాబే కారణమని అన్నారు. భారతదేశంలో మరెక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్లో సంక్షేమ పథకాలు (పెన్షన్లు) అమలు చేస్తున్నారని కొనియాడారు.

రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి, ఉమ్మడి కృష్ణాజిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎమ్. ఎస్. బేగ్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు నవ్యాంధ్ర రాష్ట్ర నిర్మాతగా మరియు అమరావతి రూపశిల్పిగా కొనియాడారు. రాష్ట్ర అభివృద్ధికి మూలపురుషుడని, యువతకు భవిష్యత్తుపై భరోసా ఇచ్చే స్ఫూర్తిప్రదాత అని ప్రశంసించారు. తెలుగు వారికి నేడు ప్రపంచవ్యాప్తంగా లభిస్తున్న గుర్తింపు కేవలం ఆయన కృషి వల్లనే సాధ్యమైందని పేర్కొన్నారు. నేటి ప్రపంచం రేపు ఏమి ఆలోచిస్తుందో, చంద్రబాబు నాయుడు ఈరోజే దాని గురించి ఆలోచిస్తారు' అనే నానుడిని ప్రస్తావిస్తూ ఆయన దూరదృష్టిని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ చెన్నుపాటి ఉషారాణి, జిల్లా పార్టీ కార్యాదర్శులు పజ్జూరు రవికుమార్, మొహమ్మద్ జైనుల్ అబిద్దీన్, పెనుగొండ శ్రీనివాస్, నాయకులు షేక్ ఫైజాన్, సారేపల్లి రాధాకృష్ణ, పామర్తి కిషోర్ బాబు, కోడూరు ఆంజనేయవాసు, దేవరపల్లి ఆంజనేయులు, పాలడుగు దుర్గాప్రసాద్, వాకా వెంకటేశ్వరరావు గౌడ్, కనకారావు, అజీజ్, పర్వతనేని రత్నశ్రీ, రేపాకుల శ్రీనివాస్, వల్లూరు సాంబశివరావు, యార్లగడ్డ రమేష్, గుమ్మడి వెంకటేశ్వరరావు, మరియు తదితరులు పాల్గొన్నారు.

# 76 చిత్రపటాలతో ప్రత్యేక ఆర్ట్ ఎగ్జిబిషన్, చంద్రబాబు జీవిత ప్రయాణాన్ని ప్రతిబింబించిన చిత్రాలు, యువతను ఆకట్టుకున్న కళా ప్రదర్శన

**– చిత్రకారులకు ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు సన్మానం**



విజయవాడ సెంట్రల్ ఏప్రిల్ 20 (మనం న్యూస్) సింగ్ నగర్లోని సెంట్రల్ ఎమ్మెల్యే కార్యాలయంలో రాష్ట్ర నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ విప్, సెంట్రల్ బొండా ఉమామహేశ్వర రావు ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి.

ఈ కార్యక్రమంలో సెంట్రల్ నియోజకవర్గ ఎన్డీఏ కూటమి నాయకులు, పార్టీ శ్రేణులు, అభిమానులు భారీ ఎత్తున పాల్గొని ముఖ్యమంత్రికు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.కార్యక్రమం సందర్భంగా కేక్ కట్ చేయడం, నాయకుడిపై అభిమానాన్ని వ్యక్తపరచడం జరిగింది, కార్యకర్తలు జై చంద్రబాబు,అభివృద్ధి నాయకుడు చంద్రబాబు వంటి నినాదాలతో ఉత్సాహంగా పాల్గొన్నారు అనంతరం ప్రముఖ చిత్రకారులు, కళారత్న అవార్డు గ్రహీత గొడ్డేటి బాలకృష్ణ (బాలు ఆర్టిస్ట్), జి.ఎన్. సాయి శ్రీ సంయుక్తంగా రూపొందించిన 76 చిత్రపటాలతో కూడిన ప్రత్యేక ఆర్ట్ ఎగ్జిబిషన్ను ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు ప్రారంభించారు. ఈ ఎగ్జిబిషన్లో చంద్రబాబు నాయుడు జూ రాజకీయ ప్రస్థానం, అభివృద్ధి దిశగా ఆయన తీసుకున్న కీలక నిర్ణయాలు, ప్రజాసేవలో ఆయన పాత్ర, రాష్ట్రానికి అందించిన సేవలు కళాత్మకంగా చిత్రీకరించబడ్డాయి.ప్రతి చిత్రపటం ఆయన జీవితంలోని ఒక ముఖ్య ఘట్టాన్ని ప్రతిబింబిస్తూ సందర్శకులను ఆకట్టుకుంది. ముఖ్యంగా యువత ఈ ప్రదర్శనను ఆసక్తిగా వీక్షిస్తూ, నాయకుడి విజన్ మరియు కృషిపై మరింత అవగాహన పొందారు.ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ:– ఇటువంటి ఆర్ట్ ఎగ్జిబిషన్లు నాయకుల జీవిత గాధలను కొత్త తరాలకు పరిచయం చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు, కళాకారుల ప్రతిభను కొనియాడుతూ, ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో సానుకూల ఆలోచనలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ ప్రత్యేక ఆర్ట్ ఎగ్జిబిషన్ను విజయవంతంగా నిర్వహించిన కళాకారులను ఎమ్మెల్యే అభినందించి సన్మానించారు, కార్యక్రమానికి హాజరైన నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఈ ప్రదర్శనను విశేషంగా అభినందించారు.



# ప్రజల కష్టాల్లో గుర్తొచ్చే దేవుడు చంద్రబాబు

విజయవాడ,ఏప్రిల్ 20,(మనం న్యూస్): ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకలు విజయవాడలోని ఎన్టీఆర్ జిల్లా టీడీపీ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. జిల్లా అధ్యక్షురాలు గద్దె అనురాధ ఆధ్వర్యంలో నాయకులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అనురాధ మాట్లాడుతూ.. ప్రజలకు కష్టం వస్తే గుర్తొచ్చే నాయకుడు చంద్రబాబు అని, పెన్షన్లు పెంచి వృద్ధులకు పెద్ద కొడుకులా అండగా నిలిచారని కొనియాడారు. నవ్యాంధ్ర నిర్మాతగా, అమరావతి రూపశిల్పిగా ఆయన కృషి వెలకట్టలేనిదని నేతలు ప్రశంసించారు. యువత భవిష్యత్తు కోసం నిరంతరం తపించే విజనరీ లీడర్ అని, ఆయన పాలన నిరంతరం సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చిట్టిబాబు, ఎం.ఎస్. బేగ్ తదితరులు పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారం పట్ల అశ్రద్ధ చూపిస్తే అధికారులపై శాఖ పరమైన చర్యలు తప్పవు నగర కమిషనర్

గుంటూరు నగర పాలక సంస్థ ఏప్రిల్ 20 (మనం న్యూస్ ప్రతినిధి); ప్రజల నుండి అందే అర్జీల పరిష్కారం పట్ల అధికారులు వేగంగా స్పందించాలని, ప్రజా సమస్యల పట్ల అలసత్వం వహించే వారిపై కఠిన చర్యలు తప్పవని గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ కె.మయూర్ అశోక్ హెచ్చరించారు. సోమవారం జీఎంసి కౌన్సిల్ సమావేశ మందిరంలో నిర్వహించిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమంలో కమిషనర్ పాల్గొని ప్రజల నుండి అర్జీలను నేరుగా స్వీకరించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటికి శాశ్వత పరిష్కారం చూపాలని, ప్రతి గురువారం పిజిఆర్ఎస్, ఇతర వేదికల ద్వారా ప్రజల నుండి అందిన అర్జీల పరిష్కార పురోగతిపై ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహిస్తామన్నారు. కేవలం కాగితాల మీద లేదా ఆన్లైన్ రికార్డుల్లో అర్జీలను పరిష్కరించినట్లు చూపడం సరికాదని, క్షేత్రస్థాయిలో దరఖాస్తుదారు సంతృప్తి చెందేలా పనులు




జరగాలని ఆదేశించారు. ముఖ్యంగా పారిశుధ్యం, డ్రైనేజీ సమస్యలు, త్రాగునీటి సరఫరా మరియు వీధి దీపాల వంటి మౌలిక సదుపాయాలకు సంబంధించిన ఫిర్యాదులపై తక్షణ స్పందన ఉండాలన్నారు. అర్జీల్లో ఏదైనా సమస్య పరిష్కారానికి సాంకేతిక ఇబ్బందులు ఎదురైతే, ఆ విషయాన్ని దరఖాస్తుదారునికి వివరించి, ఎండార్స్మెంట్ ఇవ్వాలన్నారు. నిర్ణీత గడువుల్లోగా పరిష్కారం చూపని అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. పిజిఆర్ఎస్ ద్వారా 49 అర్జీలు అందాయని, వాటిలో పట్టణ ప్రణాళిక విభాగం 16, ఇంజినీరింగ్ విభాగం 23, రెవెన్యూ విభాగం 6, ప్రజారోగ్య విభాగానికి సంబంధించి 4 ఫిర్యాదు అందాయన్నారు. కార్యక్రమంలో, అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమిషనర్ జి.సాంబశివరావు, ఎస్ఈ వెంకటేశ్వరరావు, సిఎంఓహెచ్ డాక్టర్ శాంతికళ, మేనేజర్ బాలాజీ బాషా పాల్గొన్నారు.



# అయ్యప్ప సేవా సమితి సేవలు అదర్శనీయం

**మజ్జిగ పంపిణీ చేసిన జాఫర్.రమేష్**

నందిగామ,ఏప్రిల్,20,(మనం న్యూస్): వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడమే లక్ష్యంగా కృషి చేస్తున్న అయ్యప్ప సేవా సమితి చేస్తున్న సేవలు అభినందనీయమని ఎండి జాఫర్ ప్రశంసించారు. అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో నందిగామ ఆర్టీసీ బస్టాండ్ లో సోమవారం మజ్జిగ పంపిణీ కార్గో ఏజెంట్ ఆన్లైన్ రిజర్వేషన్ కౌంటర్ నిర్వాహకులు ఎండి జాఫర్ గురుస్వామి కొప్పు రమేష్ బాబు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయ్యప్ప సేవా సమితి నిర్వహకులు నిత్యం చేస్తున్న కార్యక్రమాలు సేవకు నిదర్శనమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు,తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలని ఎన్టీఆర్ జిల్లా వ్యాప్తంగా సర్వమత ప్రార్ధనలు

**జనసేన శ్రేణులకు పిలుపునిచ్చిన జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను.**



జగ్గయ్యపేట ఏప్రియ ల్ 20 మనం న్యూస్; జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ శస్త్రచికిత్స అనంతరం త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి ప్రజాసేవలో పాల్గొనాలని ఆకాంక్షిస్తూ, ఎన్టీఆర్ జిల్లా పరిధిలోని జగ్గయ్యపేట, మైలవరం, నందిగామ, తిరువూరు, విజయవాడ సెంట్రల్, విజయవాడ తూర్పు మరియు విజయవాడ పశ్చిమ నియోజకవర్గాల్లో సర్వమత ప్రార్థనలు నిర్వహించాలని ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను పిలుపునిచ్చారు. సామినేని ఉదయభాను విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయా నియోజకవర్గాల జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, నియోజకవర్గ ఇన్చార్జిలు మరియు పీఓసీలతో సమన్వయం చేసుకుంటూ, సంబంధిత ప్రాంతాల్లో నిర్వహించే సర్వమత ప్రార్థన కార్యక్రమాలలో పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు.

## కులవివక్ష నిర్మూలనకు కృషి చేసిన

# మహనీయుడు బసవేశ్వరుడు





**డిఆర్ఓ కే చంద్రశేఖరరావు.**
**జయంతి సందర్భంగా కలెక్టరేట్లో ఘన నివాళులు**

మచిలీపట్నం: ఏప్రిల్ 20, (మనం న్యూస్): విశ్వగురు బసవేశ్వరుడు కులవివక్ష నిర్మూలనకు కృషి చేసిన గొప్ప మహనీయుడని జిల్లా రెవెన్యూ అధికారి కే చంద్రశేఖరరావు పేర్కొన్నారు.

సామాజిక సమానత్వానికి ప్రతీకగా నిలిచిన విశ్వగురు బసవేశ్వరుడు జయంతి సందర్భంగా సోమవారం కలెక్టరేట్లోని పీజీఆర్ఎస్ సమావేశపు మందిరంలో ఆయన చిత్రపటానికి డీఆర్ఓ కె చంద్రశేఖరరావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా డీఆర్ఓ మాట్లాడుతూ, బసవేశ్వరుడు 12వ శతాబ్దంలో కర్ణాటకలో జన్మించి సమాజంలో నెలకొన్న కులవ్యవస్థ, వర్ణ భేదాలు, లింగ వివక్షతలను సమూలంగా వ్యతిరేకించిన అభ్యుదయవాది అని పేర్కొన్నారు. కర్ణాటకలోని బాగేవాడిలో జన్మించిన ఆయన చిన్ననాటి నుంచే శైవ తత్వాన్ని అవగతం చేసుకుని, కర్మకాండలు, వైదిక ఆచారాలపై విమర్శనాత్మక దృక్పథాన్ని ఏర్పరచుకున్నారని తెలిపారు.

లింగాయత ధర్మ స్థాపకుడిగా బసవేశ్వరుడు సమాజంలో సమానత్వం, మానవతా విలువలు, శ్రమకు గౌరవం వంటి సిద్ధాంతాలను ప్రచారం చేశారని, ఆయన రచించిన వచన సాహిత్యం ప్రజల్లో చైతన్యాన్ని నింపిందని అన్నారు. ఆయన స్థాపించిన అనుభవ మండపం అన్ని వర్గాల ప్రజలకు తమ అభిప్రాయాలు వ్యక్తపరచుకునే వేదికగా నిలిచిందని పేర్కొన్నారు.

వర్ణాంతర వివాహాలకు ప్రోత్సాహం ఇచ్చి సామాజిక సంస్కరణలకు మార్గదర్శకుడైన బసవేశ్వరుని బోధనలు నేటికీ సమాజానికి ఆదర్శప్రాయమని డీఆర్ఓ తెలిపారు. సమానత్వం, సోదరభావం, మానవతా విలువలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని ఆయన పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో విజిలెన్స్ డిప్యూటీ కలెక్టర్ పోతురాజు, జెడ్పీ సీఈవో డాక్టర్ జె అరుణ, అవనిగడ్డ డిఎస్పి ఆర్ అభిషేక్, గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఫణి ధూర్జటి, డ్రైనేజీ శాఖ ఈఈ కిరణ్, కలెక్టరేట్ ఏవో రాధిక, పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నంలో సీఎం చంద్రబాబు జన్మదినోత్సవం సందర్భంగా రక్తదానం, ఉచిత వైద్య శిబిరం

ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 20, (మనం న్యూస్) : తెలుగు ప్రజల ఉన్నతికి తన జీవితాన్ని అంకితం చేసిన నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు 76వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నంలోని స్వర్ణ కన్వెన్షన్ హాల్లో సోమవారం రక్తదానం, ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మరియు తెలుగుదేశం పార్టీ మైలవరం నియోజకవర్గం సంయుక్తంగా నిర్వహించాయి. ఈ శిబిరాన్ని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు ప్రారంభించి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రక్తదానం చేస్తున్న దాతలను ఆయన అభినందించగా, వైద్య శిబిరానికి వచ్చిన రోగులను పరామర్శించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్ర అభివృద్ధి, ప్రజల శ్రేయస్సు కోసం సీఎం చంద్రబాబు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ఆయన విజన్ 2020తో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి పునాది వేసారని, ప్రస్తుతం విజన్ 2047 లక్ష్యంగా రాష్ట్రాన్ని మరింత ప్రగతి పథంలో నడిపిస్తున్నారని చెప్పారు. అమరావతి నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు పూర్తి వంటి కీలక కార్యక్రమాల ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు పెంచుతున్నారని వివరించారు. నాలుగు పర్యాయాలు ముఖ్యమంత్రిగా, పద్నాలుగేళ్ల ప్రతిపక్ష నాయకునిగా సేవలందించిన చంద్రబాబు నాయుడు నాయకత్వం స్ఫూర్తిదాయకమని పేర్కొంటూ, ఆయన నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మైలవరం నియోజకవర్గ ఇన్చార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు పాల్గొన్నారు.

## పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక మొత్తం 73 ఫిర్యాదులు

విజయవాడ సెంట్రల్ ఏప్రిల్ 20 (మనం న్యూస్ )ప్రజాసమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం ఉదయం 10.00 నుంచి 13.00 గంటల వరకు ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు ఎన్టీఆర్ .జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఆదేశాలు మేరకు డీసీపీ ఎ.బి.టి.ఎస్. ఉదయారాణి, కార్యక్రమాన్ని నిర్వహించారు.బాధితుల నుండి మొత్తం 73 ఫిర్యాదులు స్వీకరించి, ప్రత్యక్షంగా మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు.

ఫిర్యాదుల వివరాలు

భూ / ఆస్తి వివాదాలు, నగదు లావాదేవీలు – 36

భార్యాభర్తలు, కుటుంబ కలహాలు – 06

వివిధ మోసాలు – 05

మహిళా సంబంధిత నేరాలు – 05

దొంగతనాలు – 04

ఇతర వివిధ సమస్యలు – 17

ఈ కార్యక్రమంలో ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొని ఫిర్యాదుల పరిష్కారానికి సహకరించారు.

## ఘనంగా నారా చంద్రబాబు జన్మదిన వేడుకలు

**సేవా కార్యక్రమాలతో ప్రత్యేకత తంగిరాల సౌమ్య నేతృత్వంలో ఉత్సాహభరిత వేడుకలు.**

నందిగామ,ఏప్రిల్ 20,(మనం న్యూస్): నందిగామ పట్టణంలోని గాంధీ సెంటర్, మున్సిపల్ కార్యాలయం ఆవరణలో సోమవారం నాడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కూటమి నేతలతో కలిసి భారీ కేక్ కట్ చేసి చంద్రబాబు కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. రైతుపేట పార్టీ కార్యాలయంలో కూడా వేడుకలు ఉత్సాహంగా జరిగాయి.

తంగిరాల సౌమ్య మాట్లాడుతూ నాలుగు దశాబ్దాలుగా తెలుగుజాతిని ఉన్నతస్థానంలో నిలబెట్టిన విజనరీ నాయకుడు చంద్రబాబు నాకు, కోట్లాది యువతకు ఆదర్శం. ప్రజాసేవ, అభివృద్ధి పట్ల మా సంకల్పాన్ని ఆయన మార్గం బలపరుస్తోంది. ఆయనకు ఆయురారోగ్యం కలగాలని ఆకాంక్షిస్తున్నాను అని పేర్కొన్నారు.వేడుకల అనంతరం సౌమ్య నందిగామ డివిఆర్ ఏరియా హాస్పిటల్లో రోగులకు పండ్లు, రొట్టెలను పంపిణీ చేశారు. అలాగే నందిగామ సబ్ జైల్లో ముద్దాయిలకు పండ్లు అందజేయడం ద్వారా సేవా కార్యక్రమాలకు మరింత ప్రత్యేకతను చేర్చారు.ఈ కార్యక్రమాలలో వివిధ రాష్ట్ర కార్పోరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు, కూటమి నేతలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని వేడుకలను మరింత అర్థవంతంగా మార్చారు.






# విజనరీ పాలనతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

**ఎమ్మెల్యే బోడె ప్రసాద్ వైవిబి రాజేంద్రప్రసాద్**




ఉయ్యూరు ఏప్రియల్ 20 (మనం న్యూస్); నవ్యాంధ్ర నిర్మాత, అమరావతి రూపశిల్పి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదినోత్సవం సందర్భంగా ఉయ్యూరులో ఏర్పాటుచేసిన కేక్ కటింగ్ కార్యక్రమంలో ఎమ్మెల్యే బోడె ప్రసాద్ తో పాటు ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్ చేసిన రాజేంద్రప్రసాద్.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బోడె ప్రసాద్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడుని మనమందరం ఆదర్శంగా తీసుకొని పనిచేయాలని, ఆయన అహర్నిశలు రాష్ట్ర అభివృద్ధి కోసమే ఆలోచిస్తారని, ఆయన పాలనలో రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్ గా త్వరలోనే తయారవుతుందని బోడె ప్రసాద్ అన్నారు.

కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ముందుగా తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు నారా చంద్రబాబు నాయుడు 76 వ జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని, చంద్రబాబు నాయుడు పాలనలో రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని, ఆయన అనుభవంతో రాష్ట్రానికి పెట్టుబడులను తీసుకువస్తూ భావితరాల వారికి మంచి భవిష్యత్తుని అందించడమే లక్ష్యంగా ఆయన పని చేస్తున్నారని , అలాంటి ఆయన ముఖ్యమంత్రిగా ఉండడం మనందరం చేసుకున్న అదృష్టంగా భావించాలని రాజేంద్రప్రసాద్ అన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులుగా నూతనంగా నియమింపబడ్డ సందర్భంగా రాజేంద్రప్రసాద్ని శాలువాతో ఎమ్మెల్యే బోడె ప్రసాద్ సత్కరించారు. అనంతరం ఉయ్యూరు పార్టీ కార్యాలయం వద్ద నుంచి ర్యాలీగా బయలుదేరి అన్నా క్యాంటీన్ వద్దకు చేరుకొని డ్వాక్రా మహిళా సంఘాలు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని పేదలకు బోడె ప్రసాద్ రాజేంద్రప్రసాద్ ఆహారం అందించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన పార్టీల నాయకులు , కార్యకర్తలు, తెలుగు మహిళలు, జనసేన వీర మహిళలు పాల్గొన్నారు.

# జనాభా గణన 2027 – డిజిటల్ విధానంలో వివరాల నమోదుపై అవగాహన



మచిలీపట్నం: ఏప్రిల్ 20,(మనం న్యూస్); భారత ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహించబడుతున్న జనగణన-2027 ప్రక్రియలో భాగంగా, ఈసారి విప్లవాత్మక మార్పులు చేపట్టడం జరిగిందని జిల్లా రెవిన్యూ అధికారి కే చంద్రశేఖరరావు వెల్లడించారు. గతంలో మాన్యువల్గా జరిగిన ఈ ప్రక్రియను, దేశ చరిత్రలో మొదటిసారిగా పూర్తిస్థాయి ఆన్లైన్ విధానం ద్వారా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

సోమవారం ఉదయం కలెక్టరేట్లోని పీజీఆర్ఎస్ సమావేశపు మందిరంలో జనగణన – స్వీయ గణన ఆన్లైన్ విధానంపై అధికారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా డీఆర్వో మాట్లాడుతూ, గతంలో మాన్యువల్ విధానంలో నిర్వహించిన జనగణన ప్రక్రియ దేశ చరిత్రలో మొదటిసారిగా ఈసారి పూర్తిగా ఆన్లైన్ విధానం ద్వారా నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజల సౌకర్యార్థం 15 రోజుల పాటు స్వీయ గణన (సెల్ఫ్ ఎన్యుమరేషన్) సదుపాయం కల్పించామని, దీని ద్వారా ప్రజలు తమ వివరాలను స్వయంగా ఆన్లైన్లో నమోదు చేసుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. అలాగే ఎన్యుమరేటర్లు ఆండ్రాయిడ్ ఫోన్ల ద్వారా వివరాలను సేకరిస్తారని, ప్రజలు కూడా సెల్ఫ్ ఎన్యుమరేషన్ యాప్ను డౌన్లోడ్ చేసుకుని నమోదు చేసుకోవాలని సూచించారు. జనగణన ప్రక్రియ ఏప్రిల్ 16 నుంచి ప్రారంభమైందని, తొలి రోజున ప్రజా ప్రతినిధులు, తదుపరి రోజున అధికారులు తమ వివరాలను నమోదు చేసుకున్నారని తెలిపారు. ఈ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు మాస్టర్ ట్రైనర్లు, ఫీల్ ట్రైనర్లకు ప్రత్యేక శిక్షణ ఇచ్చినట్లు వివరించారు. జనగణన కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రజలందరూ సహకరించాలని ఆయన కోరారు.

కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఫణి ధూర్జటి ఆన్లైన్ విధానంలో స్వీయ గణన చేసుకునే విధానాన్ని ఆచరణాత్మకంగా డిజిటల్ స్క్రీన్ పై చూపించి అధికారులకు అవగాహన కల్పించారు.

కార్యక్రమంలో జెడ్పీ సీఈవో డాక్టర్ జే అరుణ, పశుసంవర్ధక శాఖ అధికారి చిన నరసింహులు, ఆర్ అండ్ బి ఈఈ లోకేశ్వరరావు, ఉద్యాన శాఖ అధికారిణి జే జ్యోతి, మత్స్య శాఖ అధికారి అయ్య నాగరాజా, ఐసిడిఎస్ పిడి ఎంఎన్ రాణి, ఎల్డిఎం రవీంద్రారెడ్డి, డ్రైనేజీ శాఖ ఈఈ కిరణ్, డిఆర్డిఏ పిడి హరిహరనాథ్, బీసీ కార్పొరేషన్ ఈడీ రాజేంద్రబాబు తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బుద్ధ వెంకన్న ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు



విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 20 (మనం న్యూస్ )జాతీయ తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76 వ జన్మదినం వేడుకలు.తెలుగు జాతి గర్వించదగ్గ భారత దేశ రాజకీయాలలో సూపర్ స్టార్ చంద్రబాబు. దేశంలో ఆయనకు ఉన్న క్రేజు ఏ నాయకులకు లేదు.చంద్రబాబు ఒక వ్యక్తి కాదు సామూహిక శక్తి.పడి లేచిన కెరటం లాగా నాలుగు సార్లు ముఖ్య మంత్రి అయ్యి మూడు సార్లు ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న చరిత్ర ఆయనకే దక్కింది.ఆయన కావాలంటే ఇంత కంటే పెద్ద పదవులు ఎన్నో వచ్చి ఉండేవి.తెలుగు ప్రజల కోసం తెలుగు జాతి కోసం ఆయన ఇక్కడే ముఖ్యమంత్రిగా ఉన్నారు.నారా భువనేశ్వరి 76 లక్షల రూపాయలు అన్న క్యాంటీన్ కు ఇచ్చారు.జాతి కోసం, పార్టీ కోసం రాష్ట్రంలో సుడిగాలి పర్యటన చేస్తున్నారు .నూర్ భాషా చైర్మన్ నాగుల్ మీరా మాట్లాడుతూ.నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజులు మరిన్ని జరుపుకోవాలని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఉమ్మడి వెంకటేశ్వరరావు, మహదేవ్ అప్పాజీ, మరుపిళ్ళ రాజేష్, అత్తులూరి పెద్దబాబు, సుఖాసి సరిత, సుభాషిని, సుబ్బారెడ్డి, ఏదిపాటి రామయ్య, గుండారపు హరిబాబు, కొట్టేటి హనుమంతరావు, పత్తి నాగేశ్వరరావు, మరియు డివిజన్ అధ్యక్షులు చిన్న సుబ్బయ్య , కామ దేవరాజ్, బొడ్డుపల్లి శీను, గుర్రంకొండ, నాగోతి రామారావు, శివశర్మ, సురభి బాలు, రేగళ్ల లక్షణ, సంతోష్, ఈగల సాంబ, అడ్లూరి కొండ, కొనికి కొండయ్య, గంగాధర్ రెడ్డి, అమరా మురళి, పిళ సుదర్శను, ముదిగొండ శివాజీ, రాష్ట్ర కార్యదర్శి షేక్ ఆషా, బోదాల నంద కుమారి, నసీమా, పితాని పద్మ, కొల్లి శారద, ఎర్రముశెట్టి పద్మ,సునీత, మట్టి లక్ష్మి, ప్రియా, దుర్గ, ఈశ్వరమ్మ, తదితరులు పాల్గొన్నారు



## ఒకరోజు సమ్మె నోటీసును మున్సిపల్ కమిషనర్‌కు అందజేసిన మున్సిపల్ కార్మికులు

జగ్గయ్యపేట ఏప్రియల్ 20 మనం న్యూస్: ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో సోమవారం పట్టణ మున్సిపల్ కమిషనర్ కృష్ణారావుకు సిఐటియు నాయకులు, కార్మికులు సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మార్చి నెల జీతాలు మున్సిపల్ కార్మికులకు ఏప్రిల్ 20వ తేదీ వచ్చిన రాకపోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇతర అవసరాల కోసం డబ్బు లేక ఇబ్బందులు పడుతున్నారని దీంతో ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఏప్రిల్ 21వ తేదీ రాష్ట్రవ్యాప్తంగా ఒకరోజు పనిబంద్ నిర్వహించాలని పిలుపునిచ్చిందని తెలిపారు. మార్చి నెల వేతనాలు వెంటనే చెల్లించాలని, 12వ పిఆర్సి కమిషన్ వెంటనే నిర్మించాలని, 2024 మున్సిపల్ కార్మికుల సమ్మె సందర్భంగా ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, రిటైర్మెంట్ వయసు 62 సంవత్సరాలకు పెంచాలని, రిటైర్ అయిన కార్మికులు స్థానంలో వారి పిల్లలకు పని కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు యూనియన్ నాయకులు వివి రాంప్రసాద్ మున్సిపల్ వర్కర్లు బుజ్జి, థామస్, ఆదెమ్మ, కోటమ్మ, కుమారి తదితరులు పాల్గొన్నారు.

## భూగర్భజలశాఖ సంచాలకులుగా కె.ఎస్.శాస్త్రి నియామకం

**బాధ్యతలు స్వీకరించిన నూతన డైరెక్టర్ కొంపెల్ల సుబ్బరాయ శాస్త్రి.**

విజయవాడ, ఏప్రిల్ 20,(మనం ప్రతినిధి): రాష్ట్ర భూగర్భ జలశాఖ, జలగణన శాఖ నూతన సంచాలకులుగా కొంపెల్ల సుబ్బరాయ శాస్త్రి సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈ శాఖలో సంయుక్త సంచాలకులుగా సేవలందిస్తున్న కె.ఎస్.శాస్త్రికి పదోన్నతి కల్పించి సంచాలకులుగా నియమిస్తూ రాష్ట్ర జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్ ఈనెల 16న ఉత్తర్వులు జారీచేశారు. ఈ మేరకు విజయవాడలోని హనుమాన్ పేటలోని రాష్ట్ర కార్యాలయంలో ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఆయన సంచాలకులుగా పూర్తి అదనపు బాధ్యతలు నిర్వహించారు. భూగర్భ జలశాఖలో అసిస్టెంట్ హైడ్రో జియాలజిస్ట్, సహాయ సంచాలకులు, ఉపసంచాలకులు, సంయుక్త సంచాలకులు తదితర వివిధ హోదాల్లో ఆయన గత 34 సంవత్సరాలుగా పనిచేసి ఎన్నో ముఖ్యమైన ప్రాజెక్టులు రూపొందించడంలో కీలకపాత్ర వహించారు. రాష్ట్రంలో ఫీల్ హైడ్రో జియోలాజికల్ సర్వేల నిర్వహణ, ఏపి గ్రేస్ వంటి వెబ్ ఆధారిత సాఫ్ట్ వేర్ తయారీలో ముఖ్యపాత్ర నిర్వహించారు. జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో నేషనల్ హైడ్రాలజీ ప్రాజెక్టు -1, 2 అమలు వంటి ప్రాజెక్టులను అమలు చేసేందుకు కృషిచేశారు.



# అప్రమత్తతే అగ్ని ప్రమాదాల నివారణకు కీలకం

**ఘనంగా ముగిసిన అగ్నిమాపక వారోత్సవాలు.**
**అవగాహనతోనే అగ్ని ప్రమాదాల నివారణ - ప్రజల సహకారం కీలకం**
**అగ్నిమాపక శాఖ అడిషనల్ డైరెక్టర్ జి. శ్రీనివాసరావు (నార్త్)**






విజయవాడ,ఏప్రిల్,20,(మనం ప్రతినిధి): రాష్ట్ర అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ఏప్రిల్ 14 నుండి 20 వరకు వారం రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన అగ్నిమాపక వారోత్సవాలు ఘనంగా ముగిశాయని అగ్నిమాపక శాఖ అడిషనల్ డైరెక్టర్ జి. శ్రీనివాసరావు (నార్త్)తెలిపారు.

స్థానిక బందరు రోడ్డు లోని పివిపి షాపింగ్ మాల్ లో అగ్ని మాపక శాఖ ఆధ్వర్యంలో సోమవారం మాక్ డ్రిల్ నిర్వహించారు.

ఈ సందర్భంగా అడిషనల్ డైరెక్టర్ జి. శ్రీనివాసరావు (నార్త్) మాట్లాడుతూ.. షాపింగ్ మాల్, వాణిజ్య సముదాయాలలో అగ్ని ప్రమాదాలపై భద్రతా చర్యలపై మాక్ డ్రిల్ చేపట్టామన్నారు..

అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణ మరియు ఆస్తి నష్టాన్ని ఎలా తగ్గించుకోవాలి, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే విషయాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించడం ఈ వారోత్సవాల ప్రధాన ఉద్దేశమని చెప్పారు.

రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 10,000కు పైగా కార్యక్రమాలు నిర్వహించామని, ఇందులో భాగంగా మాల్స్, ఆసుపత్రులు, పరిశ్రమల్లో మాక్ డ్రిల్స్ నిర్వహించడం తో పాటు అవగాహన సదస్సులు ఏర్పాటు చేశామన్నారు. పాఠశాల విద్యార్థుల్లో అగ్ని భద్రతపై చైతన్యం పెంపొందించేందుకు వ్యాస రచన పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేసినట్లు పేర్కొన్నారు. అగ్నిమాపక శాఖలో సాంకేతిక అభివృద్ధికి కూడా ప్రాధాన్యత ఇస్తున్నామని, 55 మీటర్ల టర్న్ టేబుల్ లాడర్స్ వంటి ఆధునిక పరికరాలను ఇప్పటికే అందుబాటులోకి తెచ్చామని చెప్పారు.

భవిష్యత్తులో ప్రమాదకర పరిస్థితుల్లో వేగవంతమైన సహాయక చర్యల కోసం డ్రోన్లు, రోబోటిక్ సాంకేతికతను కూడా వినియోగంలోకి తీసుకురావడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రత్యేకంగా ఆసుపత్రుల్లో (ముఖ్యంగా ఐసీయూ), పరిశ్రమల్లో ఎలక్ట్రికల్ షార్ట్ సర్క్యూట్లు, ఆక్సిజన్ సంబంధిత ప్రమాదాలను నివారించేందుకు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవడం పై శాఖ దృష్టి సారించిందన్నారు.

ఫైర్ సర్వీసెస్ అడిషనల్ డైరెక్టర్ ఆర్. జ్ఞాన సుందరం (సౌత్) మాట్లాడుతూ.. అగ్ని ప్రమాదాల నివారణకు మరియు ప్రమాద సమయాల్లో ప్రాణ, ఆస్తి నష్టాన్ని తగ్గించేందుకు అగ్నిమాపక శాఖ రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ప్రజలు, విద్యార్థులు మరియు వాణిజ్య సంస్థల సిబ్బందికి అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమాల ప్రధాన లక్ష్యమని చెప్పారు.


అగ్ని ప్రమాదాల సమయంలో పొగ వల్ల ఆక్సిజన్ స్థాయిలు తగ్గినప్పుడు, ప్రాణాలను రక్షించుకునేందుకు తడి గుడ్డను ముక్కుకు అడ్డుగా ఉంచుకోవడం వంటి ప్రాథమిక రక్షణ పద్ధతులపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.

అగ్నిమాపక దళం 24/7 అందుబాటులో ఉండి, ప్రమాద సమాచారం అందిన వెంటనే సుమారు 3–8 నిమిషాల లోపు సంఘటన స్థలానికి చేరుకుని రక్షణ చర్యలు చేపడుతుందన్నారు. ఎత్తైన భవనాల్లో ప్రమాదాలు జరిగినప్పుడు టర్న్ టేబుల్ లాడర్స్ (భీము భ్రీఝ్మా ప్పోచీచ్చీటట), ఫైర్ టవర్ల సహాయంతో బాధితులను సురక్షితంగా బయటకు తరలించే సామర్థ్యాన్ని శాఖ పెంచుకుంది.

మల్టీ స్టోరీ భవనాలు, షాపింగ్ మాల్స్ మరియు ఇతర వాణిజ్య సంస్థల సిబ్బందికి క్రమం తప్పకుండా ఫైర్ సేఫ్టీ డ్రిల్స్ మరియు శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ముందస్తు జాగ్రత్తలు మరియు సరైన శిక్షణ ద్వారా అగ్ని ప్రమాదాలను గణనీయంగా అరికట్టవచ్చని ఆయన పేర్కొంటూ, ప్రజలు భయపడకుండా, ఎటువంటి సంకోచం లేకుండా అగ్నిమాపక శాఖ సిబ్బందికి సహకరించాలని, నిర్వహించే అవగాహన కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని కోరారు. ప్రమాదం జరిగినప్పుడు ముందుగా ఫైర్ సేఫ్టీ పరికరాలతో ఏవిధంగా వ్యవహరించాలో మాక్ డ్రిల్ ద్వారా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లా ఫైర్ ఆఫీసర్ ఏ.వి శంకర్ రావు, వి ఎంసీ ఫైర్ ఆఫీసర్ మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.





# ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే రాష్ట్ర భవిష్యత్తు

## డా. బూర్ల రామాంజనేయులు

గుంటూరు పత్తిపాడు 20 (మనం న్యూస్ ప్రతినిధి): తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మరియు గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు 76 వ జన్మదిన పురస్కరించుకొని, ప్రత్తిపాడు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ఆస్పత్రులోని రోగులకు స్థానిక నాయకులు మరియు కార్యకర్తలతో కలిసి పండ్లను పంపిణీ చేసిన ప్రత్తిపాడు నియోజకవర్గ శాసనసభ్యులు డా. బూర్ల రామాంజనేయులు.పత్తిపాడు శాసనసభ్యుడు మాట్లాడుతూ. ఈరోజు పేద ప్రజలు ఆసుపత్రిలో ఉన్న రోగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధికి విశేష కృషి చేసిన దూరదృష్టి కలిగిన నాయకుడని కొనియాడారు. సాంకేతికత, మౌలిక వసతులు, పెట్టుబడుల రంగాల్లో ఆయన చేసిన కృషి రాష్ట్రానికి గుర్తింపు తీసుకువచ్చిందని తెలిపారు. చంద్రబాబు ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలు ఎంతోమందికి లబ్ధి చేకూర్చాయి. ప్రపంచమే మెచ్చినటువంటి ఒక విజనరీ నాయకులు ముఖ్యమంత్రిగా ఉండటం ఎంతో అదృష్టకరం.స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్నవారికి పండ్లు పంపిణీ చేసి, వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించారు. ఈ కార్యక్రమం ద్వారా నాయకులు, కార్యకర్తలు సేవా భావాన్ని చాటుకున్నారు.





చంద్రబాబు నాయుడు సుభిక్షంగా రాష్ట్రాన్ని పరిపాలించాలని, ప్రజలందరినీ సంక్షేమ పథకాలలో వారిని అభివృద్ధి పరచాలని, ప్రపంచం మెచ్చుకో తగ్గట్టుగా చేయాలని దృఢ సంకల్పం ఆ భగవంతుని ఇవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున అభిమానులు,కార్యకర్తలు, స్థానిక ప్రజలు,మరియు తదితరులు పాల్గొన్నారు.

# నమ్మకానికి నిలువెత్తు రూపం సీఎం చంద్రబాబు

**సీబీఎన్ పై నమ్మకంతోనే వేల ఎకరాల భూములిచ్చిన రైతులు**

**రాష్ట్ర అభివృద్ధికి అలుపెరగని శ్రామికులు**

**అన్న క్యాంటీన్ లో భోజనం చేసిన ఎమ్మెల్యే నసీర్**

**కేక్ కట్ చేసి సీఎంకు శుభాకాంక్షలు తెలిపిన కూటమి నాయకులు**



గుంటూరు ఏప్రిల్ 20 (మనం న్యూస్ ప్రతినిధి): నమ్మకానికి నిలువెత్తు నిదర్శనం సీఎం నారా చంద్రబాబు నాయుడు అని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ ఆధ్వర్యంలో గుంటూరు తూర్పు నియోజకవర్గంలో వేడుకలు నిర్వహించారు. ఎన్టీఆర్ ఐలాండ్ వద్ద భారీ కేక్ కట్ చేసి అందిరికీ పంచిపెట్టారు. ఈ సందర్భంగా అన్న క్యాంటీన్ లో కూటమి నాయకులతో కలిసి ఎమ్మెల్యే నసీర్ భోజనం చేశారు. అక్కడకు భోజనానికి వచ్చిన ప్రజలతో అన్న క్యాంటీన్ సేవల గురించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల మనసులు గెలిచిన మహర్షి సీఎం నారా చంద్రబాబు నాయుడు అని ఎమ్మెల్యే నసీర్ కొనియాడారు. రాష్ట్ర అభివృద్ధి ప్రదాత, సంక్షేమ విధాత అని చెప్పారు. విభజన కారణంగా ఆంధ్ర రాష్ట్రం కష్ట కాలంలో ఉన్నప్పుడు నేనున్నానంటూ రాష్ట్ర భవిష్యత్తును తన భుజస్కంధాలపై



నిలుపుకొని అహర్నిశలు కృషి చేస్తోన్న విజనరీ లీడర్ సీఎం నారా చంద్రబాబునాయుడు అని చెప్పారు. రాష్ట్రానికి రెండు కళ్లుగా భావించే అమరావతి, పోలవరం నిర్మాణానికి చిత్తశుద్ధితో పని చేస్తున్నారని తెలిపారు. పార్టీ ఎన్ని ఒడిదుకులు ఎదుర్కొన్నా తన గుండె నిబ్బరంతో నిలబడి అధికారంలోకి తీసుకొచ్చిన గొప్ప నాయకులని అన్నారు. అలాంటి నాయకునిపై నమ్మకంతో తమకు ఆధారమైన సుమారు 40 వేల ఎకరాలకుపైగా పంట భూములను సైతం అమరావతి రాష్ట్ర రాజధాని నిర్మాణానికి రైతులు అందించారని తెలిపారు. ఇది కేవలం రైతుల త్యాగమే కాదని, సీఎం నారా చంద్రబాబునాయుడుపై రైతులకు ఉన్న అంచలంచలమైన విశ్వాసమని అన్నారు. నారా చంద్రబాబులాంటి నాయకులు రాష్ట్ర ప్రజలకు దొరకడం గొప్ప అదృష్టమని చెప్పారు.ఆయన నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు.

# ఉపాధి హామీ పథకంపై నీలినీడలు

**పూనూరు గౌతమ్ రెడ్డి వైసీపీ రాష్ట్ర ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు**



విజయవాడ సెంట్రల్ ఏప్రిల్ 20 (మనం న్యూస్ ) కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అనాలోచిత నిర్ణయాలతో రోడ్డున పడ్డ పేద కార్మికులు.

మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకాన్ని మార్చి, 'జీరామ్ జీ' పథకాన్ని తీసుకురావడంపై దేశవ్యాప్త నిరసనలు.

2025-26 సంవత్సరానికి గానూ పనిదినాలు ఏకంగా 57.6 శాతానికి తగ్గింపు.ఏటా 100 రోజుల పని కల్పించాలనే నిబంధన ఉన్నా, పనిదినాల్లో భారీగా కోత విధిస్తున్న సర్కార్.

2024-25లో 40.67 లక్షల మందికి లబ్ధి చేకూరగా, 2025-26లో ఆ సంఖ్య 23.4 లక్షలకు పతనం.సుమారు 17.37 లక్షల మంది కార్మికులకు ఉపాధి కరువు.2024-25లో 24.52 కోట్ల పనిదినాలు ఉంటే, ప్రస్తుత ఏడాదికి అవి 18.59 కోట్లకు పరిమితం.

గతంలో సగటున రూ. 11,000 పైచిలుకు సంపాదించే కార్మికులకు, ఇప్పుడు కనీస వేతనం అందడం గగనంగా మారిన వైనం.

ఉపాధి హామీ అణచివేతపై వివరాలను వెల్లడించిన లిబ్ టెక్ సంస్థ. ప్రభుత్వాల మొండి వైఖరితో 12.33 లక్షల మంది శ్రామికులు వీధిన పడ్డారని విమర్శలు.

లేబర్ బడ్జెట్ పెంచి, హాజరు పట్టికల్లో అవకతవకలను అరికట్టాలని కార్మిక వర్గాల డిమాండ్.ఉపాధి హామీ పథకంపై రాజకీయ దుమారం రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి సంబంధించి సుమారు 1,200 కోట్ల రూపాయల బకాయిలు పెట్టిందని విమర్శ.

నిజమైన కార్మికులకు పని కల్పించకుండా, కేవలం అధికార పార్టీ సానుభూతిపరులకే డబ్బులు చెల్లిస్తున్నారని ఆరోపణ.గత జగన్ ప్రభుత్వంలో 80 వేల మంది వికలాంగ కార్మికులకు లబ్ధి చేకూరగా, ప్రస్తుత ప్రభుత్వంలో ఆ సంఖ్య 66 వేలకు పడిపోయిందని వెల్లడి.జగన్ హయాంలో 25.55 కోట్ల పని దినాలు ఉంటే, చంద్రబాబు హయాంలో అవి 18.59 కోట్లకు తగ్గిపోయాయని గణాంకాలతో వివరణ.

2023లో 75.43 లక్షల మందికి ఉపాధి లభించగా, ప్రస్తుత కాలంలో అది కేవలం 67.62 లక్షలకే పరిమితమైంది

గత ప్రభుత్వంలో మున్సిపల్ కార్మికుల జీతాలను రూ. 9,000 నుండి రూ. 22,000 కు పెంచిన విషయాన్ని గుర్తు చేశారు

సరైన ఉపాధి దొరక్క గ్రామీణ ప్రాంతాల్లో కార్మికులు ఆత్మహత్యల దిశగా వెళ్తున్నారని, ప్రభుత్వం తక్షణమే స్పందించాలి

కేంద్ర ప్రభుత్వం వద్ద బకాయిలు అడిగి తెచ్చుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైంది

ప్రస్తుత ప్రభుత్వం కార్మిక వర్గం పట్ల మొండి వైఖరిని ప్రదర్శిస్తోంది

ప్రతి మంగళవారం అప్పుల కోసం తిరుగుతూ, ఇప్పటికే లక్షల కోట్ల రూపాయల అప్పులు చేసింది

ప్రభుత్వం చేస్తున్న అప్పులతో సామాన్య ప్రజలు ఆకలితో అలమటిస్తున్నారు

గ్రామీణ ఉపాధి హామీ పథకం కార్మికుల పొట్ట కొట్టే ప్రయత్నం చేస్తే సహించేదు

కార్మికులకు మద్దతుగా అన్ని సంఘాలు ఏకమై పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తాం

కార్మికులకు వెంటనే పాత బకాయిలను చెల్లించాలి.చట్ట ప్రకారం ప్రతి కార్మికుడికి 100 రోజుల పని దినాలను కల్పించాలి.హాజరు పట్టికలో జరుగుతున్న అక్రమాలను అరికట్టాలి.ఉపాధి హామీ పథకంలో అవినీతికి పాల్పడుతున్న అధికారులు, నాయకులపై తక్షణమే సస్పెన్షన్ వేటు వేయాలి



## సత్య దివ్యాంగుల సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత దద్దోచ్చినం పంపిణీ.

నందిగామ,ఏప్రిల్,20,(మనం న్యూస్): అక్షయ తృతీయ సందర్భంగా బంగారం షాపుల వారి సౌజన్యంతో సత్య దివ్యాంగులు సేవాసమితి చలివేంద్రం వద్ద దద్దోజనం పంపిణీ కార్యక్రమం జరిగింది దాతల సహకారం మరవలేనిది అంటున్న రామిరెడ్డి కోటి సూర్యం ఈ కార్యక్రమానికి సహకరించిన బంగారం షాపుల వాళ్ళందరికీ నా ధన్యవాదాలు ఈ మండే ఎండలో బాటసారూలు ఆనంద వ్యక్తం చేశారు 800 మందికి దద్దోజనం వితరణ కార్యక్రమం జరిగింది ప్రతిరోజు కూలింగ్ వాటర్ వితరణ జగ్గయ్యపేట జువెలరీ వారి సహకారంతో వారిని నిర్వాహకులు రామిరెడ్డి కోట సూర్యం అభినందించారు,ఈ కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు,తదితరులు పాల్గోన్నారు

## వర్షాలు పడక ముందే నగరంలోని డ్రైన్లు అన్ని పూర్తి చేయాలి

**అధికారులకు తెలియజేసిన నగర కమిషనర్**

గుంటూరు నగరపాలక సంస్థ ఏప్రిల్ 20 (మనం న్యూస్ ప్రతినిధి): నగరంలో డ్రైన్ పూడికతీత పనులు మంగళవారం నుండే ప్రారంభించాలని, వర్షాకాలనికి ముందే నగరంలోని ప్రధాన డ్రైన్లలో పూడికతీత పూర్తి కావాలని, ఇప్పటికే టెండర్ ప్రక్రియ పూర్తైనందున స్థానికంగా 5 మందితో పర్యవేక్షణ కమిటి పూడికతీత పనులను పరిశీలిన జరగాలని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ ఇంజినీరింగ్ అధికారులకు ఆదేశించారు. సోమవారం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కమిషనర్ చాంబర్ లో మాన్ సూన్ ప్లాన్ అమలుపై ఇంజినీరింగ్ అధికారులతో సమీక్షా సమావేశం జరిగింది.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వర్షాలు కురవక ముందే నగరంలోని మేజర్, మీడియం డ్రైన్లలో పూడికతీత పూర్తయ్యేలా ఏఈల వారీగా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలన్నారు. పూడికను డ్రైన్ పూర్తి లోతు నుండి తీయాలని, తీసిన పూడికను 24 గంటలలోగా తొలగించాలని స్పష్టం చేశారు. జలధారలో భాగంగా నగరంలోని ప్రతి చెరువులో పూడిక తీయాలని, అందుకు అవసరమైన ప్రణాళిక, నూతన జేసిబీను కొనుగోలు చేయాలని,



అప్పటివరకు జేసిబీలను అద్దెకు తీసుకోవాలన్నారు. సాదారణ నిధులు, 15 ఫైనాన్స్ నిధులతో వార్డ్ ల వారీగా నివేదిక ఇవ్వాలని ఎస్ఈని ఆదేశించారు. వర్షాలు రాక ముందే ప్రతిపాదిత నూతన డ్రైన్ నిర్మాణాలు పూర్తీ చేయాలని, చలివేంద్రాలను త్వరితగతిన ఏర్పాటు చేయాలన్నారు.ప్రస్తుతం ఉన్న పార్క్ ల్లో బ్యూటిఫికేషన్ చేస్తూనే, నూతన పార్క్ ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్దం చేయాలని ఈఈలను ఆదేశించారు. నగరంలోని అన్న క్యాంటీన్లలో నీడ కోసం షెడ్స్ ఏర్పాటు,మరమత్తులు, నగరంలోని నగరపాలక సంస్థ టాయ్ లెట్స్ మరమత్తులు వేగంగా చేయాలన్నారు.గతేడాది వర్షాలకు ముంపుకి గురైన ప్రాంతాల్లో ఈ ఏడాది ప్రజలు ఇబ్బందులు పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు.డొంక రోడ్ 3 వంతెనల వద్ద రైల్వే శాఖ బొంగరాలబీడు వైపు ప్రతిపాదించిన ప్రధాన అవుట్ ఫాల్ డ్రైన్ నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించుటకు రైల్వే ఉన్నతాధికారులతో మాట్లాడతామన్నారు.

కార్యక్రమంలో ఎస్ఈ వెంకటేశ్వరరావు, ఈఈలు సుందర్రామిరెడ్డి, వేణుగోపాల్, విష్ణు, కళ్యాణరావు పాల్గొన్నారు.



## అగ్ని ప్రమాదంలో ఇల్లు సర్వం కోల్పోయిన బాధితులకు. వైఎస్ఆర్ పార్టీ నాయకులు రేగుల లోకేశ్వరరావు ఆర్థిక సాయం అందించారు

ముసునూరు ఏప్రిల్ 20 (మనం న్యూస్) ముసునూరు మండలం గ్రామంలో నిన్న సాయంత్రం ఎస్సీ ఏరియాలో భారీ అగ్నిప్రమాదం జరిగింది.ఈ ఘటనలో రెండు ఇళ్లు పూర్తిగా అగ్ని ఆహుతి అయ్యాయి ఈ విషయం తెలుసుకున్న ముసునూరు గ్రామం వైఎస్ఆర్ పార్టీ నాయకులు రేగుల లోకేశ్వరరావు పటాహుటిన ఘటనా స్థలానికి చేరుకొని బాధితులను ఓదార్చి వారికి అండగా నిలుస్తామని అని అన్నారు. కొంత నగదు సాయం మరియు 20 చీరలు అందించారు ఇంకా వారికి అన్ని విధాల ఆదుకుంటామని వారికి ధైర్యం చెప్పారు

## అండగా నిలిచిన పోలీస్ సిబ్బంది

**కుటుంబానికి ఆర్థిక సాయం.**



విస్సన్నపేట,ఏప్రిల్ 20,(మనం న్యూస్): విస్సన్నపేటలో మృతి చెందిన హోంగార్డు మహేష్ కుటుంబానికి మైలవరం సబ్ డివిజన్ పోలీస్ సిబ్బంది అండగా నిలిచారు. వారు సేకరించిన రూ.93 వేల ఆర్థిక సాయాన్ని సీఐ గిరిబాబు చేతుల మీదుగా అందజేశారు. ఈ మొత్తాన్ని మహేష్ కుమార్తె చరిత శ్రీ పేరిట ఎస్బీఐలో ఫిక్స్డ్ డిపాజిట్ చేశారు. ఆపదలో ఉన్న సహచరుడి కుటుంబానికి అండగా నిలిచిన పోలీస్ సిబ్బందిని స్థానికులు అభినందించారు.

## సమస్యలు పరిష్కరించాలంటూ ఏపీ ఎన్ జి జి ఓ రాష్ట్ర నాయకులు విద్యాసాగర్ కు వినతి పత్రం అందజేసిన నర్సస్

విజయవాడ తూర్పు ఏప్రిల్ 20 (మనం న్యూస్ )తిరుపతిలో కాంట్రాక్ట్ నర్సుల వినతి – ఈ నెలలోనే జీతాలు చెల్లించాలని డిమాండ్ ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ కాంట్రాక్ట్ నర్సస్ అసోసియేషన్ తరపున ఈ రోజు తిరుపతిలో ఏపీ ఎన్జీ జి జీవో అధ్యక్షులు విద్యాసాగర్ ని, ప్రధాన కార్యదర్శి డీవీ రమణ ని కలిసి వినతిపత్రం అందజేశారు. కాంట్రాక్ట్ సిబ్బందికి సి ఫ్ ఎం ఎస్ ద్వారా ఈ నెలలోనే జీతాలు చెల్లించేలా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని వారు కోరారు. జీతాల చెల్లింపులో జరుగుతున్న ఆలస్యాల వల్ల నర్సులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రతినిధులు వివరించారు. ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, త్వరితగతిన పరిష్కారం చూపించాలని నాయకులను అభ్యర్థించారు.



# ఘనంగా సి.బి.యన్ జన్మదిన వేడుకలు

వీరులపాడు , ఏప్రిల్ 20, మనం న్యూస్: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన సందర్భంగా వీరులపాడు మండలం లో జుజ్జురు తెలుగుదేశం పార్టీ ఆఫీస్ లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. స్థానిక మండలం నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు ఘనంగా జరిగాయి. పార్టీ శ్రేణులు, కార్యకర్తలు మరియు అభిమానుల కోలాహలం మధ్య మండలం నాయకులు కె. శ్రీనివాసరావు మరియు మాస్టర్ యర్రంరెడ్డి నిహన్ కేక్ కట్ చేసి ముఖ్యమంత్రికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వం, దూరదృష్టి మరియు అవిరామ కృషి గురించి ఘనంగా వర్ణించారు. మా ప్రియతమ నాయకుడు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఒక అసాధారణ నాయకుడు కాదు. ఆయన దూరదృష్టి,



అధునాతన ఆలోచనలు, నిరంతర కృషి వల్లే రాష్ట్రం నేడు అభివృద్ధి పథంలో వేగంగా ముందుకు సాగుతోందన్నారు. సాంకేతికత, ఇన్నోవేషన్, పరిశ్రమలు, వ్యవసాయం, మౌలిక సదుపాయాలు వంటి ప్రతి రంగంలోనూ ఆయన చేపట్టిన సంస్కరణలు రాష్ట్ర చరిత్రలో మైలురాళ్లుగా నిలుస్తాయన్నారు. నేటి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం, మహిళల సాధికారత, గ్రామీణ అభివృద్ధి, నగరాల అభివృద్ధి వంటి ప్రతి ప్రాధాన్యతను సమానంగా చూస్తూ రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్నారన్నారు. ఆయన నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా ఎదగాలనేది మా అందరి కల అని అన్నారు. ముఖ్యమంత్రి నిండు నూరేళ్లు సంపూర్ణ ఆరోగ్యంతో, అజేయ స్ఫూర్తితో వర్ధిల్లాలని, రాష్ట్ర అభివృద్ధిలో మరిన్ని మైలురాళ్లు అధిగమించాలని హృదయపూర్వకంగా ఆకాంక్షిస్తున్నానన్నారు. ఆయనకు మా అందరి నుంచి జేజేలు అని శ్రీనివాస్ ఘనంగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ముఖ్య నేతలు కాప రాంబాబు, శేషు, మధు, మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున అభిమానులు పాల్గొని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి జేజేలు పలికారు.

# 64 డివిజన్ అధ్యక్షుడు కే రవికుమార్ ఆధ్వర్యంలో ఘనంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 76వ జన్మదిన వేడుకలు

విజయవాడ సెంట్రల్ ఏప్రిల్ 20( మనం న్యూస్ ) ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకలు. 64 డివిజన్ అధ్యక్షుడు కే రవికుమార్ ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వర రావు ఆదేశాల మేరకు 64 వ డివిజన్ తెలుగుదేశం పార్టీ.నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా డివిజన్ అధ్యక్షులు కే రవికుమార్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ ఘనంగా నిర్వహించారు డివిజన్ అధ్యక్షుడు కే రవికుమార్ మాట్లాడుతూ. హైటెక్ సిటీ సృష్టికర్తగా, అమరావతి రూపశిల్పి చంద్రబాబు అంటే ఒక పేరు కాదని, ఒక బ్రాండ్ అని హైటెక్ సిటీ సృష్టికర్తగా, అమరావతి రూపశిల్పిగా చరిత్రలో నిలిచిపోయే నాయకుడు చంద్రబాబు అని రవికుమార్ కుమార్ కొనియాడారు. సోమవారం ఉదయం చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలు 64 వ డివిజన్ కండ్రిక సమీపంలో ఘనంగా నిర్వహించారు. కేకు కటింగ్ చేసి చంద్రబాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. చంద్రబాబు చేసిన ప్రతి పని చరిత్రలో నిలుస్తుందని, దానికి ఉదాహరనే హైటెక్ సిటీ అన్నారు. చంద్రబాబు నిర్మించిన హైటెక్ సిటి నేడు తెలంగాణ రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి ప్రధాన ఆధారంగా నిలిచిందని అన్నారు. డ్వాక్రా గ్రూపులను సృష్టించి మహిళలను సైతం బ్యాంకులకు పంపిణి వ్యక్తీ చంద్రబాబు అన్నారు. కొన్ని బ్యాంకులు కేవలం డ్వాక్రా గ్రూపులు వలెనే కొనసాగుతున్నాయి అనడానికి ఎటువంటి సందేహం లేదన్నారు. పేదలకు అన్నం అందించే అన్నా క్యాంటీన్ల రూపకర్త చంద్రబాబు అన్నారు. సమయపాలన, కష్టపడి పనిచేయడంలో ఆయన వ్యక్తిత్వం అందరికీ ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో. 64 వ డివిజన్ అధ్యక్షులు కే రవికుమార్ టిడిపి పార్టీ నాయకులు కార్యకర్తలు , స్థానికులు,పాల్గొన్నారు.

# జీవితంలో గురువు పాత్ర కీలకం

**ఇక్బాల్ మాస్టర్ ఉద్యోగ విరమణ కార్యక్రమంలో గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్**



గుంటూరు, ఏప్రిల్,20,(మనం న్యూస్)జీవితంలో ఉన్నత మార్గంలో పయనించేందుకు గురువు పాత్ర ఎంతో కీలకమని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. బుడంపాడు పాఠశాల టీచర్ గా ఇక్బాల్ ఉద్యోగ విరమణ సందర్భంగా సోమవారం స్థానిక పొన్నూరు రోడ్డులోని ఎం కన్వెన్షన్ హాలులో నిర్వహించిన కార్యక్రమానికి ఎమ్మెల్యే నసీర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ పాఠశాలకు ఒక ఉపాధ్యాయుడు రిటైర్ అవడం అంటే కేవలం ఉద్యోగం ముగియడం కాదని, ఎంతో అనుభవం దూరమవ్వడమేనని చెప్పారు. గురువు అంటే కేవలం పాఠాలు చెప్పేవారు కాదని, జీవితానికి గమ్యం నేర్పే మార్గదర్శి అని, అజ్ఞానాంధకారాన్ని తొలగించి జ్ఞాన దీపాన్ని వెలిగించే మహనీయులని కొనియాడారు. పాఠ్యపుస్తకాల్లో ఉన్న విషయాలను మాత్రమే కాదని, మన జీవితం ఎలా నిలబడాలో, ఎలా ఆలోచించాలో, ఎలా మంచి మనుషులుగా మారాలో నేర్పిస్తారని తెలిపారు. ఎన్ని సంవత్సరాలు గడిచినా, మన గురువు తరగతి గది జ్ఞాపకాలు మన హృదయాల్లో ఎప్పటికీ నిలిచిపోతాయని అన్నారు. పరీక్షల ముందు ఇచ్చిన ప్రోత్సాహం, తప్పులు చేసినప్పుడు చూపిన సహనం, విజయాన్ని సాధించినప్పుడు ఇచ్చిన అభినందనలు గురువు మన ఉన్నతికి వేసే పునాదులని అన్నారు. ఎందరో విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపిన ఇక్బాల్ మాస్టర్ శేష జీవితం సంతోషంగా సాగాలని ఎమ్మెల్యే నసీర్ అన్నారు.

# అదరహో.. కొండపల్లి బొమ్మల పండగ..

- విజయవంతంగా ముగిసిన మూడు రోజుల ఉత్సవాలు
- కొండపల్లి బొమ్మకు, కొండపల్లి కళాకారులకు కొత్త ఉత్తేజం
- చివరి రోజు కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్న పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్
- రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ సంచాలకులు కేఎస్ విశ్వనాథన్
- ఆద్యంతం కళాకారులను ప్రోత్సహించిన మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్

జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ. ఏపీ నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ

పి.మీరాహుస్సేన్ ఖాన్.

(విజయవాడ, మనం బ్యూరో): ప్రపంచ వారసత్వ దినోత్సవం సందర్భంగా ఈ నెల 18న ప్రారంభమైన కొండపల్లి బొమ్మల పండగ వైభవంగా ముగిసింది. చివరి రోజు కార్యక్రమాల్లో రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ సంచాలకులు కేఎస్ విశ్వనాథన్తో పాటు మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు, జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, ఏపీ నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొని కొండపల్లి కళను విశ్వవ్యాప్తం చేసేలా ప్రోత్సహించారు.

చివరి రోజు మార్కెటింగ్, వ్యాపార అవకాశాలపై చర్చతో పాటు ఆటవిడుపుగా రోప్ పుల్లింగ్, మ్యూజికల్ చైర్స్, లెమన్ అండ్ స్పూన్, గోనెసంచి పరుగు వంటి పోటీలు సందర్శకులకు ఆనందాన్ని పంచాయి. బొమ్మల ప్రేరణతో పిల్లల ఫ్యాషన్ షో, పవర్ విమెన్ ఆఫ్ కొండపల్లి, పిండివంటల ప్రదర్శన, సాంస్కృతిక ప్రదర్శనలు ఉత్సాహపరిచాయి. కొండపల్లి బొమ్మల పండుగ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. వారసత్వ సంస్కృతి, ఆధునిక జెన్ జెడ్, పండగలు, సుస్థిర అభివృద్ధి తదితర అంశాలపై మార్చి 8న కొండపల్లి బొమ్మల పోటీ నిర్వహించడం జరిగింది.. ఇందులోని విజేతలకు రూ. లక్ష విలువైన బహుమతులు, సర్టిఫికెట్లు ప్రదానం చేశారు.



కొండపల్లి బొమ్మ మన ఘన వారసత్వానికి ప్రతీక: కేఎస్ విశ్వనాథన్, డైరెక్టర్, సమాచార పౌర సంబంధాల శాఖ

కొండపల్లి బొమ్మ మన ఘన వారసత్వానికి ప్రతీక అని.. ఈ వారసత్వ సంపదను మనమందరం కలిపి కాపాడుకుందామని.. హస్తకళాకారుల సంక్షేమానికి, మన వారసత్వ కళల పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం విశేష కృషి చేస్తోందని రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ సంచాలకులు కేఎస్ విశ్వనాథన్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పర్యాటక రంగ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికతో ముందుకెళ్తోందని.. ఈ క్రమంలో కొండపల్లి బొమ్మల పండగను, ప్రపంచ వారసత్వ దినోత్సవం సందర్భంగా ఘనంగా నిర్వహించినట్లు వెల్లడించారు. ఈ పండగ వెలకట్టలేని వారసత్వ సంపద పరిరక్షణకు, హస్తకళాకారుల సమగ్ర అభివృద్ధికి తోడ్పడుతుందని పేర్కొన్నారు. ఇక్కడ ఏర్పాటు చేసిన ఎక్స్పీరియన్స్ సెంటర్ పర్యాటక శాఖ, జిల్లా అధికార యంత్రాంగం వినూత్న చొరవకు నిలువుటద్దమని పేర్కొన్నారు. పర్యాటక రంగాన్ని ప్రోత్సహించేందుకు కూడా ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు. ఎంతో కష్టపడి తమ కళాత్మక హృదయంతో కొండపల్లి బొమ్మలను తీర్చిదిద్దుతున్న కళాకారులకు ప్రతిఒక్కరు చేయూతగా నిలిచి ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని కేఎస్ విశ్వనాథన్ పక్రుష్ణప్రసాదు ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి పర్యాటకం, హస్తకళల అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారని.. వరల్ క్లాస్ రాజధాని అమరావతి అభివృద్ధి నేపథ్యంలో భవిష్యత్తులో ఈ ప్రాంతానికి.. ఈ ప్రాంత కొండపల్లి బొమ్మకు మరింత ప్రోత్సాహం లభిస్తుందని కేఎస్ విశ్వనాథన్ పేర్కొన్నారు.

కొండపల్లి బొమ్మల పండగకు విశేష స్పందన: కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రపంచ వారసత్వ దినోత్సవం సందర్భంగా ఈనెల 18వ తేదీన ప్రారంభమై.. మూడు రోజులపాటు నిర్వహించిన కొండపల్లి బొమ్మల పండగకు విశేష స్పందన లభించిందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి కళాకారులు పండగకు వచ్చి తమ కళాత్మక కౌశలాన్ని ప్రదర్శించారని.. కొండపల్లి బొమ్మకు ప్రపంచవ్యాప్త గుర్తింపు లభించాలన్న సంకల్పంతో నిర్వహించిన కార్యక్రమానికి చేయూతగా నిలిచారని పేర్కొన్నారు. పెద్దఎత్తున కళాభిమానులు, యువత ఉత్సాహంగా పాల్గొని కళాకారులకు విలువైన ప్రోత్సాహం అందించారని తెలిపారు. మన గొప్ప 400 ఏళ్ల చరిత్ర కలిగిన కొండపల్లి బొమ్మ వారసత్వ సంపద గురించి ప్రతి ఒక్కరూ మాట్లాడుకునేలా పండగ ఆద్యంతం ఉత్సాహంగా జరిగిందని వివరించారు. కొండపల్లి కార్నివాల్ కు వేలాదిగా ప్రజలు తరలివచ్చారని తెలిపారు. కొండపల్లి బొమ్మల పండగ విశేషాలకు సోషల్ మీడియాలో దాదాపు కోటి వరకు వ్యూస్ వచ్చాయని తెలిపారు. మూడు రోజులపాటు జరిగిన వివిధ వినూత్న కార్యక్రమాల సమాహారంతో ఒక ప్రత్యేక పుస్తకాన్ని ప్రచురించనున్నట్లు వెల్లడించారు. ఈ డాక్యుమెంటేషన్ భవిష్యత్తుకు మార్గదర్శకంగా నిలుస్తుందని.. కొండపల్లి బొమ్మల వారసత్వ సంపద నిరాటంకంగా వెలుగులు వెదజల్లడానికి తోడ్పడుతుందని పేర్కొన్నారు. కళ కలకాలం నిలిచి ఉండడానికి, కళాకారులు అన్ని విధాల అభివృద్ధి పథంలో ముందుకెళ్లడానికి ఇలాంటి కార్యక్రమాలు దోహద పడతాయని వివరించారు. కొండపల్లి ఖిల్లా అభివృద్ధికి కూడా కృషి చేయడం జరుగుతుందని.. కొండపల్లి ఊరు గుండా కొండపల్లి కోటపైకి వెళ్లే పాత రహదారి అభివృద్ధికి కృషిచేస్తున్నట్లు వెల్లడించారు. కొండపల్లి బొమ్మల పండగ విజయానికి సహకరించిన, భాగస్వాములైన ప్రతిఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు₹ కొండపల్లి బొమ్మల పండగ మొదటి రోజు నుంచి చివరి రోజు వరకు జరిగిన వివిధ కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొని కొండపల్లి కళకు పూర్వ వైభవం తెచ్చేందుకు, ప్రపంచ వ్యాప్తంగా కళను చేర్చేందుకు తనదైన ముద్రతో కళాకారులను ఉత్సాహపరిచారు. కొండపల్లి బొమ్మ అలనాటి రాజుల సాంస్కృతిక కళా పోషణకు ప్రతీక అని.. రాచరికం పోయినా ప్రజాస్వామ్య వ్యవస్థలో ఆ బొమ్మ వైభవం వర్ధిల్లుతోందని, ఈ వైభవాన్ని విశ్వవ్యాప్తం చేసే లక్ష్యంతో నిర్వహించిన పండగను విజయవంతం చేసిన ప్రతిఒక్కరికీ అభినందనలు తెలిపారు.

కార్యక్రమంలో కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు, రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ రేగుళ్ల మల్లికార్జునరావు, కొండపల్లి ఆరట్స్ అండ్ క్రాఫట్స్ సొసైటీ చైర్మన్ సూర్యప్రకాశ్, సొసైటీ ప్రతినిధులు, జిల్లా పర్యాటక అధికారి ఎ.శిల్పా, విజయవాడ ఆర్టీఐహెచ్ సీఈవో జి.కృష్ణన్, జిల్లా యువజన సంక్షేమ అధికారి డా. కొల్లేటి రమేష్, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.







## అడ్మిషన్ల ప్రక్రియ వేగవంతం చేయాలి

విస్సన్నపేట,ఏప్రిల్ 20,(మనం న్యూస్): విస్సన్నపేటలో బడి పిలుస్తుంది కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. స్థానిక ఎంపీపీఎస్ న్యూ బీసీ కాలనీ పాఠశాలను తహశీల్దార్ లక్ష్మి కళ్యాణి, ఎంపీడీవో సీహెచ్ చిన రాట్నాలు, ఎంఈఓ-1 శంకరరావు సందర్శించారు. పాఠశాలలో నూతనంగా 16 మంది విద్యార్థులకు ఎంపీడీవో అడ్మిషన్లు ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని ఎంఆర్వో అన్నారు. పిల్లలను ప్రభుత్వ బడల్లో చేర్పించాలని సూచించారు.

## ఘనంగా ఉపాధ్యాయుల బడిబాట కార్యక్రమం




పెనుగొలను,ఏప్రిల్ 20,(మనం న్యూస్): గంపలగూడెం మండలం పెనుగొలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు సోమవారం బడిబాట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులతో కలిసి గ్రామ ప్రధాన వీధుల్లో ర్యాలీ చేస్తూ విద్యా పథకాలపై అవగాహన కల్పించారు. ప్రభుత్వ బడుల్లో లభించే ఉచిత పుస్తకాలు, యూనిఫాం, నాణ్యమైన మధ్యాహ్న భోజనం, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల బోధన గురించి తల్లిదండ్రులకు వివరించారు.



## దేశ రాజకీయాలను ప్రభావితం చేసిన నేత సీఎం: కొలికపూడి

తిరువూరు,ఏప్రిల్ 20,(మనం న్యూస్): తిరువూరులో సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించారు. ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మున్సిపల్ కార్మికులను సత్కరించి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామీణ స్థాయి నుంచి దేశ రాజకీయాలను ప్రభావితం చేసిన నాయకుడు చంద్రబాబు అని ఎమ్మెల్యే కొనియాడారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.